నవతెలంగాణ
వరంగల్

1

బుధవారం డిసెంబర్ 25, 2024 www.navatelangana.com

పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:



ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరసోదరీమణులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని, క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయమన్నారు. క్రిస్టియన్ సోదం "సోదరీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని కోరారు.

ఎనుమాముల మార్కెట్ చైర్మన్ గిరీపై నీలినీడలు..

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

ఎనుమాముల మార్కెట్ చైర్మన్‌గిరీపై నీలినీడలు కమ్ముతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 'కుడా' చైర్మెన్ పదవి తరువాత నామినేటెడ్ పదవుల్లో ఎనుమాముల మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవే కీలకమైంది. ఈ పదవికి కాంగ్రెస్ నాయకులు పులి అనిల్‌కుమార్ సతీమణిని ఎంపిక చేసినట్లు తెలిసింది. నియామకానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు మాత్రం నేటికీ జారీ కాకపోవడం సందేహాలకు తావిచ్చింది. ఇదిలావుంటే ఇదే పదవి కోసం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ ప్రయత్నిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పులి అనిల్‌కుమార్ సతీమణి పేరును ప్రతిపాదించడంతో ఈ నియామకానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులే తరువాయి అన్న ప్రచారం జరిగింది. ఈనియామకానికి సంబంధించిన ఉత్తర్వులు రావడంలో తీవ్ర జాప్యం జరగడంతో పార్టీలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు పులి అనిల్‌కుమార్ శాసనసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో కృషి చేశారు. రాష్ట్ర పార్టీ నాయకత్వంలోనూ మంచి గుర్తింపు పొందిన పులి అనిల్‌కుమార్ ఈపదవిని ఆశించడం, ఆయన పేరును దాదాపు



ఖరారు చేసినట్లు వార్తలు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా అనేక మార్కెట్ కమిటీల పాలకవర్గాలను ప్రకటించినా ఎనుమాముల మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని మాత్రం ప్రకటించకపోవడంతో ఈపదవికి పార్టీలో తీవ్ర పోటీ నెలకొందన్న ప్రచారం ముమ్మరమైంది. ఎనుమాముల మార్కెట్ వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో వుండడంతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈపదవిని తన వర్గీయులకు దక్కేలా చక్రం తిప్పారు. ఈక్రమంలో ఎస్సీ మహిళకు రిజర్వ్ అయిన ఎనుమాముల మార్కెట్ చైర్మన్ పదవికి పులి అనిల్‌కుమార్ సతీమణిని ఖరారు చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరిగింది. ఉత్తర్వుల్లో తీవ్ర జాప్యం జరగడం సందేహాలకు తావిచ్చింది.

పట్టుపడుతున్న 'నమిండ్ల'

వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఆశించి భంగపడ్డ నమిండ్ల శ్రీనివాస్ తన సతీమణికి ఎనుమాముల మార్కెట్ చైర్మెన్‌గిరీని ఇప్పించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. పార్టీ టికెట్ ఆశించి భంగపడడంతో ఎమ్మెల్యే ఎన్నికల్లోనూ పార్టీని వీడకుండా పార్టీలోనే వుండడంతో 'నమిండ్ల'కు ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో ఎనుమాముల మార్కెట్ చైర్మన్‌గిరీకి తీవ్ర పోటీ ఏర్పడింది. నమిండ్ల శ్రీనివాస్ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట కాంగ్రెస్ టికెట్‌ను ఆశించి భంగపడ్డ నమిండ్ల శ్రీనివాస్‌కు గత ఏడాది కాలంగా ఎలాంటి నామినేటెడ్ పదవి ఇవ్వలేదు. ఈక్రమంలో ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గిరిపై 'నమిండ్ల' పట్టుపడుతున్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. ఏదేమైనా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేస్తేనే ఎవరికీ ఈపదవి దక్కుతుందో తేలే అవకాశముంది.

అన్ని మతాలను గౌరవిస్తున్న ప్రజా ప్రభుత్వం



● ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులాలు, మతాలు వేరైనప్పటికీ మనమందరం ఒకటే అనే భావనతో అందరం కలిసి జీవిస్తున్నామన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో దేశంలో అందరికీ సమానహక్కులున్నాయన్నారు. దేశంలో అన్ని మతాలు, కులాలు సమానమని ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శమన్నారు. నియోజకవర్గంలోని క్రిష్టియన్లకు ఎలాంటి సమస్యలున్నా ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు. క్రిష్టమస్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. ఏసుక్రీస్తు మనుష్యులను ప్రేమించాలని బోధించారన్నారు. సేవాభావంతో మెలగాలని చెప్పారు. ఆయన బోధనలను మానవాళి ఆచరించాలన్నారు. ఈకార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనితా రామక్రిష్ణ, ఏసీపీ సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి తర్వాత మహిళలకు నాణ్యమైన చీరలు

● గత ప్రభుత్వం నాసిరకం చీరల పంపిణీ.

● ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-సంగెం

గత ప్రభుత్వం హయాంలో నాసిరకం చీరలను మహిళలకు పంపిణీ చేశారని, అందువల్ల ప్రజా ప్రభుత్వం వాటిని పంపిణీ చేయకుండా రాబోయే సంక్రాంతి తర్వాత నాణ్యమైన చీరలను మహిళలకు అందివ్వడానికి తగు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాట్రాపల్లి గ్రామంలో సినాయి పవర్ మినిస్ట్రీస్ చర్చిలో జరిగిన క్రిస్మస్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు పండుగ కానుకలుగా దుస్తులను పంపిణీ చేయాలని ఆలోచన ఉన్నప్పటికీ గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఈసారి పంపిణీ చేయడం లేదన్నారు. కులాలు మతాలు వేరైనప్పటికీ మనమందరం ఒకటే అనే భావనతో కలిసి జీవిస్తున్నామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే మనందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని అన్నారు. భారతదేశంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయన్నారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శం అని, నియోజకవర్గంలోని క్రిస్టియన్లకు ఎలాంటి సమస్యలున్న ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, క్రిస్టియన్లు క్రిస్మస్ పండుగను



ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్ కుమార్, ఎస్సై ఎల్ నరేష్, వివిధ గ్రామాల పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టి రమేష్, తాహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీఓ రవీందర్, సూపరింటెడ్ బి విజయ్ పాల్ రెడ్డి, ఎస్సై నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేష్, నాయకులు కండకట్ల నరహరి, మెట్టుపల్లి రమేష్, సంధ్యారాణి, రాధిక, ఉమాదేవి, సారంగపాణి, పాస్టర్ ఫెలోషిప్ ఫిలిప్ జాన్, ప్రశాంత్, సురేష్, చంద్రశేఖర్, మండల పాస్టర్లు, మండల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో సకల వర్గాలు సుభిక్షం..



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - రాయపర్తి

ప్రజాపాలనలో సకల వర్గాలు సుభిక్షంగా వర్ధిల్లుతున్నాయని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె 45 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 39 మంది లబ్ధిదారులకు సీఎం నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడపిల్లలు పెళ్లి చేయాలంటే ఇబ్బంది పడే రోజులు పోయాయని తెలిపారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్నగా నిలుస్తున్నాడు అని కొనియాడారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో పేద కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని వ్యాఖ్యానించారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అనారోగ్యాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని ఉపోద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ఒక్క పథకం ప్రజల సంక్షేమానికేనన్నారు. రాయపర్తి మండల ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఏఓ వీరభద్రం, ఎంపీవో ప్రకాష్, ఆర్ఐ చంద్రమోహన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఇల్లంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, పుల్లెంగుల నర్సయ్య, గబ్బెట బాబు, యాదగిరి, బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మచ్చ రమేష్, ఎండి ఉస్మాన్, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీహెచ్ఎ(ఎఫ్) రాత పరీక్షను నిలిపివేయాలి

ఎమ్మెల్యే నాగరాజును కలిసిన వైద్య ఆరోగ్య కమిటీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ నాయకులు కలిసి ఈనెల 29న జరుగుతున్న ఎంపిహెచ్ఎ(ఎఫ్) రాత పరీక్షను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా కమిటీ ప్రతినిధులు నర్మదా, సరోజ, రోజి తదితరులు మాట్లాడుతూ ఎలాంటి రాత పరీక్షలు లేకుండా సర్వీసును క్రమబద్ధీకరణ కోసం ఎఎన్ఎం లు చేసిన పోరాటాలు, సమ్మెలను దృష్టిలో ఉంచుకొని రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయుటకు వైద్య ఆరోగ్యశాఖ ముగ్గురు అధికారులతో కూడిన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈకమిటీ ఎలాంటి చర్చ జరపకుండానే పాత నోటిఫికేషన్‌లో రాత పరీక్షకు తేదీ



ప్రకటించడంతో ఎఎన్ఎంలు ఆందోళన చెందుతున్నారన్నారు. కాబట్టి సమస్యను అర్థం చేసుకొని రాత పరీక్షను వాయిదావేయుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సోదర సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీయమన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని ఆకాక్షించారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్



క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు. యేసు క్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనందకాంతులు వెల్లివిరియాలని, అన్ని రంగాల్లో జిల్లా మంరిత ప్రగతి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఎంపీడీవో రవీందర్‌కు సన్మానం..

నవతెలంగాణ-సంగెం.



జిల్లా ఎంపీడీఓల కార్యవర్గ ఎన్నికల్లో జిల్లా సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మండల ఎంపీడీవో కె.రవీందర్‌ను మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు ఓంప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ రజిత, ఏపీఓ గణేష్, సీవోలు విజయ్ కుమార్, వివేక్, రాజు, రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, కార్యాలయ సహాయకులు జి.రాజు, పి.రాజు, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు

నవతెలంగాణ-పర్వతగిరి



చలి కాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు తెలిపారు. వరంగల్ జిల్లా లోని పర్వతగిరి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి చర్చించారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రజల్లో చైతన్యం కలిగించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మోహన్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ రాజ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, పీహెచ్ఎన్ నిర్మల, ఫార్మసిస్ట్ రాజేందర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు వసంత, ఎన్సీడీ స్టాఫ్ నర్స్ కల్పన సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం ఇల్లంద గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన అంతర్గత రహదారి నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వర్ధన్నపేట తహసీల్దార్ ఇల్లంద గ్రామ ప్రత్యేకాధికారి విజయ్ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ లతో కలిసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు లక్షల పైగా ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా అంతర్గత రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్, మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు అక్బర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, ఇల్లంద, కొత్తపల్లి, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, తాళ్లపెల్లి యాదగిరి, మహేందర్, రాజరాజేశ్వర దేవాలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, సీనియర్ నాయకుకు గుంటి కుమారస్వామి, సాయిలు, తాటికాయల రాములు, ఎద్దు రాజేంద్రప్రసాద్, సుంకరి లక్ష్మీనారాయణ, బ్రహ్మచారి, బొమ్మెర స్వామి, జనార్ధన్,బండ కుమార స్వామి, సీసీ గోలి కొమురయ్య, మండల అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, పద్మఆకుల స్రవంతి, కత్తి స్రవంతి, స్వప్న, రమ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంక్షలు లేకుండా వ్యవసాయ కూలీలకు భరోసా పథకం అమలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



ఉపాధిహామీ పథకంతో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలకు భరోసా పథకం అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో పెద్ది మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని హామీ నిచ్చిందన్నారు. తీరా ఉపాధిహామీ పథకం కింద వంద రోజులు పనులు చేసి వారికే ఇస్తామని చెప్పడం మోసపూరితమే అవుతుందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఉపాధిహామీ పథకం కింద సక్రమంగా పనిదినాలు కల్పించలేదన్నారు. వంద రోజుల పాటు పనులు చేసిన వారు రెండు శాతానికి మించి ఉండరని మిగతా వారందరికీ భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ మెండి చెయి చూపించడానికి కుట్ర పన్నుతుందని విమర్శించారు. నాడు కేసీఆర్ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపించారన్నారు. రాష్ట్రంలో అత్యధిక మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్నారని కొద్ది రోజుల పాటు వ్యవసాయ పనులు ముగిశాక వారందరూ ఉపాధిహామీ, ఇతర కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతి పథకం అమలుకు కొర్రీలు పెట్టి అమలు చేసి కొద్ది మందికి మాత్రమే వర్తింపజేస్తూ ద్రోహం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ధాన్యంపై రూ.500ల బోనస్ ఇస్తామని చెప్పి తీరా సన్నాలకు మాత్రమే ఇస్తూ మోసగించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వ్యవసాయ కూలీలకు భేషరతుగా రూ.12వేలను అందజేయాలన్నారు. ఆరు గ్యారెంటీల హామీలు అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూ ప్రభుత్వ మోసాలను ఎండగడుతామని హెచ్చరించారు.

ఆన్‌లైన్‌లో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం

అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్



పెరుగుతున్న అవసరాలు అందుబాటులోకి వచ్చిన ఆధునిక టెక్నాలజీ ద్వారా ఆన్‌లైన్‌లోనే వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన వినియోగదారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఎస్‌వో కిష్టయ్య ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సివిల్ సప్లైస్ డీఎం సంధ్యారాణి, డీసీఐసీ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ , కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, క్యాట్కో ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్‌ఠాగూర్, సిటీ కన్స్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దామోదర్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని, డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయపాలన అనే అంశంపై అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వివిధ స్థాయిలలో నష్టపోయిన, మోసపోయిన వినియోగదారులు సంబంధిత ఆధారాలతో డిజిటల్ విధానంలో ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఫిర్యాదులపై వర్చువల్ విధానంలో విచారణ జరిపి సత్వర న్యాయ పరిష్కారం పొందవచ్చని తెలిపారు. వినియోదారుల రక్షణ చట్టంలో అనేక మార్పులు జరిగాయని, అయిన ప్పటికీ అవగాహన లేకపోవడంతో వినియోగ దారులు నష్టపోతూనే ఉన్నారన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వినియోగదారులు ఎదుర్కొం టున్న పలు సమస్యలను కన్స్యూమర్స్ ఫోరం ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చారని, వీటిపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. డీఎస్ఓ కిష్టయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ విభాగంలో కన్స్యూమర్స్ సమస్యల పరిష్కారానికి వివిధ స్థాయిల అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం డీసీఐసీ అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు నాగేల్లి సారంగం, బెజ్జంకి ప్రభాకర్, ఎం.సంపత్, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

ముఖ్యమంత్రికి డీవైఎఫ్ఐ లేఖ

నవతెలంగాణ-వరంగల్



గ్రేటర్ వరంగల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, కట్టడాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఫిర్యాదు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులపై అమానుషంగా ప్రవర్తిస్తున్న కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై చర్య లు తీసుకొని మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కె శ్రీదేవి కి లేఖలు విడుదల చేసి పోస్ట్ ద్వారా పంపించారు. ఈ సంద ర్భంగా తిరుపతి మాట్లాడారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో అనేకచోట్ల అక్రమ నిర్మాణాలు జరుగు తుంటే వాటిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే, స్పందించి, విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన సంఘాల నాయకులను మీరు నివసించే ఇంటి లేదా ఆఫీస్ అనుమతి పత్రాలు చూపెట్టాలని, చూసాకే స్పందిస్తామని, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసే వారి డాక్యుమెంట్స్ చూడాలని, నాకు చూపెట్టాలని ఆదేశించడం సరికాదన్నారు. ఎక్కడ లేని విధంగా కమిషనర్ ఈవిధంగా ప్రవర్తించడం అంటే అక్రమార్కులకు అండగా నిలుస్తుందనే అనుమానం వస్తుందని, వారిని పరోక్షంగా ప్రోత్సహించడం కోసం, ఫిర్యాదు దారులను భయపెట్టించేందుకు కోసం కమిషనర్ ఈ రకంగా వ్యవహరిస్తున్న తీరు పై ప్రభుత్వం, అధికారులు స్పందించాలని, ప్రతి ప్రజావాణి, ప్రతి సారి మీడియాలో టౌన్ ప్లానింగ్, అక్రమ కట్టడాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నా కనీసం స్పందించని కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహయ కార్యదర్శి ఓ.చిరంజీవి, అశోక్, సతీష్, కుమార్, అభి తదితరులు పాల్గొన్నారు.

మనీ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-నర్సంపేట

యువత మనీ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కలిగి ఉండాలని బిట్స్ ప్రిన్సిపాల్ ఎల్.సంపత్ అన్నారు. మంగళవారం బాలాజీ విద్యా సంస్థలో ఎంబీఏ విద్యార్థులకు 'అవేర్‌నెస్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ ఇన్ ఇండియా' అనే అంశంపై రెండురోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాపు ముగిసింది. ఈసందర్భంగా కొటాక్ సెక్యూరిటీస్, ఎస్ఐఎస్ఎం వారి సామాజిక బాధ్యతగా నిర్వహించి పెట్టుబడి లక్ష్యాలను సెబీ అథరైజ్‌మోటార్, ట్రైనర్ బి.విష్ణు కుమార్ వివరించారు. ఈకార్యక్రమంలో బిట్స్ ప్రిన్సిపాల్ వీఎస్.హరిహరన్, ఏసీ వీ.నారాయణ, ఏవో ఎస్.సురేష్, ప్రోగ్రాం కన్వీనర్ ఎ.గోపి, బిట్స్ హెచ్‌వోడీ జి.నరేష్, కో-ఆర్డినేటర్ ఎస్.భరత్, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎలైట్ స్కూల్లో ఘనంగా గ్రీన్ డే వేడుకలు



నవతెలంగాణ-నయీంనగర్
హనుమకొండ 100 ఫీట్ రోడ్ లోని ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా గ్రీన్‌డే వేడుకలను మంగళవారం నిర్వహించారు.ఈ వేడుకలో విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా, చెట్లను పెంచడం వలన భూమిపై ఉండేటువంటి మానవజాతికి కలిగేటువంటి లాభాలను, మనం తినేటువంటి ఆహారము, పర్యావరణ పరిరక్షణ గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మాడుగుల రాజిరెడ్డి , కరస్పాండెంట్ హరితరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మందుబాబులకు రూ.7050 జరిమాన

నవతెలంగాణ-శాయంపేట
మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మందుబాబులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో దొరకడంతో పరకాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏడుగురికి రూ. 7,050లు జరిమాన విధించినట్లు ఎస్ఐ జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండల పరిధిలోని గ్రామాల్లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించగా పుట్టసాయిచరణ్, సయ్యద్ జహంగీర్, పంగ శివప్రసాద్, దానబోయిన రాజు, గజ్జి ఐలయ్య, ఇమ్మడిశెట్టి రాజేందర్, మహమ్మద్ సుల్తాన్ మద్యం సేవించి పట్టుబడ్డారు. వీరిని మంగళవారం పరకాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారికి రూ.7,050లు జరిమాన విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మద్యం మత్తులోనే రోడ్డు ప్రమాదాలుజరిగి ప్రాణనష్టం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

టీజీఓ సభ్యులకు ఎమ్మెల్యే అభినందన

నవతెలంగాణ-సుబేదారి



ఉమ్మడివరంగల్ జిల్లా నుండి టీజీఓ అసోసియేషన్ రాష్ట్ర కమిటీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిజీఓ రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రాతినిథ్యం వహిస్తున్న జగన్‌మోహన్‌రావుతో పాటు మరో నలుగురు ఎన్నిక కావడం ఉమ్మడి వరంగల్ జిల్లాకు గర్వకారణమన్నారు. గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందని తెలియచేసారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి హనుమకొండ పట్టణంలో స్థలం కేటాయించాలని కోరిన వెంటనే వారు అంగీకరించి తప్పకుండా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు , హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాసరి మురళీధర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల ఫీజు తగ్గించాలని వీసీకి వినతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని మూడు రోజుల క్రితం విడుదల చేసిన డిగ్రీ ఇయర్ వైజ్ బ్యాక్ లాగ్ సబ్జెక్టుల పరీక్షల ఫీజు తగ్గించాలని కేయూ వీసీ ప్రతాపరెడ్డిని మంగళవారం బీఎస్ఎఫ్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి, జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ ఒక్కో విద్యార్థికి రూ.7వేలు వరకు ఉందని అంతా చెల్లించే పరిస్థితి లేదన్నారు. ప్రకటించిన ఫీజులలో సగం వరకు తగ్గించాలని వీసీని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు దాసరి అఖిల్, సయ్యద్ అలీ, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్‌ను మంగళవారం మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్‌చైర్మన్ మారపల్లి రవీందర్, సాదునాగరాజు, చింతలరవిపాల్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం,గాజె రాజేందర్,ధైనంపల్లి సుమన్, మత్స్యగిరిస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి లు ఎస్సై జక్కుల పరమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏకశిల హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



దేశంలో అన్ని మతాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో కేయూసీ రోడ్ హనుమకొండలోని ఏకశిల హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు చిన్నారులు మేరీమాత, ఏంజిల్స్, క్రిస్మస్‌తాతగా చక్కగా ముస్తాబై అందంగా అలంకరించిన క్రిస్మస్ ట్రీ చుట్టూ ఆటపాటలతో కోలాహలం చేశారు. క్రిస్మస్ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాట్యంఅందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూసోదర భావంతో కలిసిమెలిసి మెలగాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు చేయడం హర్షనీయం అన్నారు. ముందస్తుగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ఏకశిల ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్వప్న, స్వాతి ,కల్పన ,సుమలత, మమత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జానపదకళాకారుడు రమేష్‌కు సన్మానం

నవతెలంగాణ-నడికూడ



రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, యువకళావాహిని, సారిపల్లి కొండలరావు సౌజన్యంతో, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నడికుడకు చెందిన జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్ ను రవీంద్రభారతిలో నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కమలాపూర్



ఇటీవల మృతి చెందిన చేనేత కార్మికుని కుటుంబాలకు రూ.10వేల ఆర్థిక సహాయం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీరాణి చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు చెనుమల్ల మొండయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు రూ.5 వేలు, వ్యాపారవేత్త స్వర్ణం రవి రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ సర్పంచి మాట్ల రవి, విష్ణు దాసు, వంశీధర్‌రావు, పోడేటి బిక్షపతి, ఆస్కార్ అశోక్, మెండు రమేష్, ఆడేపు శ్రీకాంత్, గూడెపు మొగిలయ్య, చందాసాని లక్ష్మీనారాయణ, ఆకునూరి సాంబయ్య, చిరంజీవి బాలాజీ పాల్గొన్నారు.

బస్టాండ్ సుందరీకరణ పనులు పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



కూడా ఆధ్వర్యంలో చేపట్టిన బస్టాండ్ సెంటర్లో సుందరికరుణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. ఆమె అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆమె వెంట కూడా అధికారులు, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, సుక్కినే సంతాజి, తదితరులు ఉన్నారు.

ప్రపంచానికి ప్రేమను పంచిన ఏసుక్రీస్తు : తహసిల్దార్ సురేష్

నవతెలంగాణ-కమలాపూర్



ప్రపంచ మానవాళికి ప్రేమను పంచిన వ్యక్తి ఏసుక్రీస్తు అని తాసిల్దార్ సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ క్రిస్మస్ వేడుకలను పాస్టర్లు ఏసుదాస్, ఆనంద్, పాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ప్రేమను పంచిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. శత్రువును సైతం ప్రేమించమని చెప్పిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని గుర్తు చేశారు. సిఐ హరికష్ణ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని పంచి సరైన మార్గంలో నడిచి ఒక మార్గదర్శకుడిగా ఉన్న వ్యక్తి అని అన్నారు. ఒకరిపట్ల ఒకరు ప్రేమను పంచుతూ గౌరవంగా ఉండాలని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు బోధనలు నిజజీవితంలో ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండె బాబు, సింగిల్ విండో చైర్మన్ సంపత్ రావు, ఆర్ ఐ సమ్మయ్య, ఎంపీఓ రవి, పాస్టర్లు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

జాతర నిర్వహణ కోసం సమిష్టిగా పనిచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-భీమదేవరపల్లి
కొత్తకొండ జాతర నిర్వహణ కోసం అన్నిశాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య జాతర కోసం చేస్తున్న ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్నిశాఖల అధికారులు జాతరకు వచ్చే సందర్శకులకు ఇబ్బందులురాకుండా చూడాలని ఆదేశించారు. జాతర పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సరిపడా సిబ్బందిని కేటాయించాలన్నారు. మంచినీరు నీటి ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వైద్య సేవలు అందించడంలో తేడా రావద్దని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తుగా పోలీస్‌శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, డీఎంఅండ్‌హెచ్ఓ అప్పయ్య, బిడబ్ల్యుఓ జయంతి, హనుమకొండ ఆర్టీసీ మేనేజర్ విజయ భాను, డిపిఆర్ఓ భానుప్రసాద్ , కాజీపేట ఏసీపీ తిరుమల్, ఆలయ కార్య నిర్వహణాధికారి కిషన్‌రావు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవమానించడం సిగ్గుచేటు

- ఎమ్మెల్యేలు కడియం, నాయిని, కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
బాధ్యతాయుతమైన కేంద్రమంత్రి హోదాలో ఉన్న అమిత్‌షా భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను అవమానించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజులు అన్నారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డిలు తొలుత అంబేద్కర్‌జంక్షన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని పెద్దఎత్తున నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా మీడియా ఉద్దేశించి వారు మాట్లాడుతూ మొదటి నుంచి బీజేపీ ప్రభుత్వం మతతత్వాన్ని ప్రేరేపిస్తూ, కాంగ్రెస్‌పై విషం చిమ్ముతుందన్నారు.



గతంలో కాంగ్రెస్ గాంధీ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసి తీరు పార్లమెంట్ సాక్షిగా అంబేడ్కర్‌పై అమిత్ షా మాట్లాడిన తీరుపై ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్రమంత్రి మండలి నుంచి అమిత్‌షాను తొలగించాలని లేదంటే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చెప్పాడుతామని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు, నాయకులు భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము లేఖరాసి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, ఈ.వి. శ్రీనివాస్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, టీపీసీసీ నాయకులు కూచన రవళి,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,బిన్నీ లక్ష్మణ్,ఎం.పి. ఆనంద్,మిర్జా అజీజుల్లా బేగ్,బంక సరళ,పింగిలి వెంకటరం నర్సింహారెడ్డి, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, వీసం సురేందర్ రెడ్డి,రంజిత్‌రెడ్డి, కట్ల రఘుపాల్ రెడ్డి, రహీమున్నిసా బేగం,ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీడబ్ల్యుఎంసీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని సీఎంకు లేఖ

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి



నవతెలంగాణ-నయీంనగర్
గ్రేటర్ వరంగల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, కట్టడాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఫిర్యాదు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులపై అమానుషంగా ప్రవర్తిస్తున్న కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో అనేకచోట్ల అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వాటిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే, స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిపోయి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన సంఘాల నాయకులు నివసించే ఇంటి, ఆఫీస్ అనుమతి పత్రాలు చూపెట్టాలని, చూసాకే స్పందిస్తామని అనడం సరికాదని, ఎక్కడా లేనివిధంగా కమిషనర్ ఈ విధంగా ప్రవర్తించడం అక్రమార్కులకు అండగా నిలుస్తుందనే అనుమానం వస్తుందని, వారిని పరోక్షంగా ప్రోత్సహించడం కోసం, ఫిర్యాదు దారులను భయపెట్టించేందుకు కోసం కమిషనర్ ఈరకంగా వ్యవహరిస్తున్న తీరుపై ప్రభుత్వము ,అధికారులు స్పందించాలని, గ్రీవెన్స్‌సెల్, మీడియాలో టౌన్ ప్లానింగ్ అక్రమ కట్టడాలపై అనేక ఫిర్యాదులు వస్తున్న కనీసం స్పందించని కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోని మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కె శ్రీదేవికి లేఖలు విడుదల చేసి పోస్ట్ ద్వారా పంపించారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, అశోక్ సతీష్, కుమార్, అభి పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

నవతెలంగాణ-కమలాపూర్
ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, గునిపర్తి, నేరెళ్ల, గ్రామాల్లోని బీఆర్ఎస్, బీజేపీల నుండి 300 మంది కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. గత పదేళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు విస్మరించాయని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చుకుంటూ ప్రజల మన్ననలు పొందుతుందని గుర్తు చేశారు.



రాబోయే రోజుల్లో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజాపాలన ఉంటుందని గుర్తు చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే తమ నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న ప్రజలు అతన్ని నమ్మడం లేదని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల లోపు ఉన్న రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపగడపకు తీసుకుపోవాలని కార్యకర్తలకు నిర్దేశించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీరాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కెత్త రవి,విజేందర్, శరత్,పరశురాములు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ
సీపీఐ(ఎం) దర్గా ఏరియా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్‌ని పార్లమెంటులో అవమానించిన అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం దర్గా గాంధీ సెంటర్లో దర్గా ఏరియా కమిటీ మరియు మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న సీపీఐ(ఎం) కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్‌ను అవమానించేలా ప్రతిపక్షాలు పదేపదే అంబేద్కర్ పేరును ఉచ్చరించడం కంటే ఏదైనా దేవుని పేరు తలుచుకుంటే మీరు స్వర్గానికి వెళతారని భారత రాజ్యాంగ నిర్మాతని అవమానించి అదే రాజ్యాంగం ద్వారా ఎంపీఐ చట్టసభలో మంత్రిగా ఉంటూ రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన అమిత్‌షాపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అమిత్ షా దేశ ప్రజలకు బే శరతుగా క్షమాపణ చెప్పాలని, కేంద్రంలో అధికార బీజేపీ అమిత్ షాను మంత్రిమండలి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో అన్ని వర్గాల ప్రజలు మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దర్గా ఏరియా కార్యదర్శి మండల కమిటీ సభ్యులు తొట్టే మల్లేశం యాదవ్ మాట్లాడుతూ రాబోవు కాలంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగా బిజెపి ఆర్ఎస్ఎస్ వ్యూహాత్మక ఎత్తుగడలలో భాగంగా అమిత్ షా పార్లమెంటులో ఈ విధంగా ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడుతున్నారని, రాజ్యాంగం ఈ దేశంలో ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించి సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని సమాజం కొరకు కులమతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించిందని అలాంటి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అలాంటి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు దండు మొగిలి, బాలరాజు, మేక మల్ల బాబు, మంద కుమార్, యజ్ఞం రవి, తాళ్ల శంకర్, ఎండి మునావర్ ఖాన్, టేకుల శివాజీ, రమేష్, మంద కుమారస్వామి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా మొన్న పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి, కేంద్ర కేబినెట్ నుంచి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని హసన్ పర్తి 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ డిమాండ్ చేశారు.మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వీసం సురేందర్‌రెడ్డి, బల్సుకూరి శ్రీనివాస్,మేకల ఆనందం, జన్ను రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆశా బస్‌జాతా పోస్టర్ ఆవిష్కరణ

- 29న జరిగే సభను జయప్రదం చేయండి
- ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-నయీంనగర్



ఆశా యూనియన్ రాష్ట్ర బస్ జాతాను జయప్రదం చేయాలని కోరుతూ హన్మకొండ సుందరయ్య భవనంలో మంగళవారం ఆశా యూనియన్ నాయకులతో కలిసి ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ బస్‌జాతా పోస్టర్,కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాధవి, రాగుల రమేష్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు 18వేల రూపాయల ఫిక్స్ వేతనం, పని భద్రత హామీలను అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి రాష్ట్రవ్యాప్త బస్సుజాతా ప్రారంభమైందని తెలిపారు. జిల్లా కేంద్రానికి బస్సుజాత ఈనెల 29 ఆదివారం వస్తుందని జిల్లా కేంద్రంలో జరిగే సభలో ఆశా వర్కర్లంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సంక్షేమ పథకాలన్నీ కూడా ఆశా వర్కర్లకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.పద్మ, సిహెచ్.రాజేశ్వరి, పుతిలి, సంధ్య, రమ, పద్మ ఈసంపెల్లి శోభ, జ్యోతి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ యువతకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి
మైనారిటీ యువతకు వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు హనుమకొండ జిల్లా మైనార్టీఅధికారి దాసరి మురళీధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ మైనారిటీ యువత ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైన్లు, పారసీలకు వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చుచున్నది. ఇట్టి శిక్షణ 60మంది యువతకు అందించుటకు రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ద్వారా ఆమోదించటం జరిగినది. కావున అర్హులైన యువత ఇట్టి శిక్షణ కొరకు దరఖాస్తుచేసుకోవాలని సూచించారు.శిక్షణ తరగతులు జనువరి నెలలో ప్రారంభించబడును. కోర్సువివరాలు ఏమనగా జూనియర్ సాఫ్ట్ వేర్ డెవోలోపర్స్, డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్ మూడు నెలలు కోర్సు కు ఇంటర్ ఆపైన చదివిన 18 నుంచి 35 ఏళ్లలోపు ఉండాలి. తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.2లక్షలలోపు ఉండాలి. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్, అవసరమైన సర్టిఫికెట్ కాపీలు జత చేయాలన్నారు.

నవోదయలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్లో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ మామిడి పృథ్వి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ దయ, దాతృత్వం విశ్వవ్యాప్త సందేశాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, రాజేందర్, వెంకట్, సందీప్, ప్రసూన, జ్యోత్స్న, విద్యసౌమ్య, జయ, మౌనిక, సోనీ, సంధ్య, స్వాతి, మాధవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ
హసన్‌పర్తి : క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం లార్డ్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కనకం కిరణ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్టరవి, సంగాల విక్టరీబాబు, పాస్టర్లు కిషోర్ కుమార్, ప్రవీణ్, కిరణ్‌నాథన్, పాస్టర్ ఆర్‌వీ.రత్నం, బ్రదర్ ప్రకాష్, కపాల్,కాంగ్రెస్ నాయకులు మట్టెడు అనిల్‌కుమార్, పుట్టరాజు,పెండ్యాల వీనస్,గోల్కొండ రజినీ కాంత్, కొండేటి హరీష్, లార్డ్ ఆశ్రమం యాజమాన్యులు నాగమూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బయో ఇన్‌పుట్ సెంటర్‌తో ఆర్థిక స్వావలంబన

- మండల వ్యవసాయ అధికారి గంగాజమున

నవతెలంగాణ-శాయంపేట



బయో ఇన్‌పుట్ సెంటర్ లతో మహిళలకు ఆర్థిక తోడ్పాటు అవుతుందని మండలవ్యవసాయ అధికారి క్యాతం గంగాజమున అన్నారు. మండలంలోని ఆరెపల్లిలో మంగళవారం ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సిరిమువ్వ స్వశక్తి మహిళా సంఘం నిర్వహణలో బయో ఇన్పుట్ సెంటర్‌ను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఏవో గంగాజమున పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, యూనిట్ మేనేజర్ గుడిమల్ల మానస, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ అక్కల రమేష్, క్షేత్రసిబ్బంది పల్నాటి రాంబాబు, కవిత, జ్యోతి, అరుణ, విమల, రేణుక,లక్ష్మి అనిత, శ్రీనివాస్, కొమురయ్య, వీరన్న, నాగేశ్వరరావు, రాజేందర్, రాజిరెడ్డి, సమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు

- జేసీబీ, మూడు ట్రాక్టర్లు సీజ్

నవతెలంగాణ-శాయంపేట



చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం శాయంపేట గ్రామంలోని నల్లకుంట చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్ర మంగా రాత్రివేళలో చెరువు మట్టి తరలిస్తుండగా పక్క సమాచారం మేరకు వాహనాలను పట్టుకున్నట్లు తెలిపారు. మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను, జేసీబీని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్‌లు ధైనం పల్లి రాజు, నాగులగాని నాగరాజు, ధైనంపల్లి విజయ్, అసిస్‌కుమార్, జెసిబి ఓనర్ బూర్గులరాజ్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బీఎల్ఎం చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం కాజీపేట బీఎల్ఎం చర్చిలో కాజీపేట మండల తహసిల్దార్ బావు సింగ్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి కట్ చేసి భక్తులకు మధ్యాహ్నభోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బావుసింగ్ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ పండుగ ప్రేమను పంచుతుందని మంచిని కోరుకుంటుందని శాంతియుతంగా అందరు కలిసిమెలిసి జీవించాలనే ది పండుగఉద్దేశం అన్నారు. అంతరం పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వివరిస్తూ, గీతాలాపనలతో ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు తహసిల్దార్‌కు అభి నందనలు తెలుపుతూ తహసిల్దార్‌ను, ఆర్ఐలు, కార్పొరేటర్‌ను, మెట్టుగుట్ట చైర్మన్‌లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్చిపాస్టర్లు, డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ కుమార్ యాదవ్ , మెట్టుగుట్ట చైర్మన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కృష్ణ, శివ స్థానికులు పాల్గొన్నారు.



విశ్వదీప్తి పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకుని మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్స్ పాల్ ఎంకె సూదర్శనన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఏసు అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రార్థనలు చేశారు. ప్రేమ,శాంతి మార్గం చూపిన కరుణామయుడు ఏసు అని కొనియాడారు.

జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలి పాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



ప్రజలు సుభిక్షంగా ఉండాలి : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

ఏసు అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. కాటారం బీఎల్ఎన్ గార్డెన్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మాట్లాడారు. మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు ఏసుక్రీస్తుని అన్నారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులు మంత్రి శ్రీధర్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మాజీ ఎంపీపీ పంథకాని సమ్మయ్య, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో మంగళవారం అయ్యప్పస్వామి మహా పడి పూజ వైభవంగా జరిగింది. మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. నాగేంద్ర స్వామి ఆలయ ఫౌండర్ రమేష్, మాజీ ఎంపీపీ బి రాణిభాయ్‌రామారావు, మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షులు కోట రాజబాబు, పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్‌ఖాన్ సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకు తోట సుధాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నగేష్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కటకం అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మతిన్ ఖాన్ పాల్గొన్నారు.



'ఎంజీఎం'లో ఘనంగా క్రిస్మస్ సంబురాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హై స్కూల్‌లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సిఎస్ఐ హెూలీ మాన్యువల్ చర్చ్ విశ్వాసకులు, యేసు క్రీస్తు ఆరాధకులు విద్యార్థుల చేత పాటలు, నృత్యాలు చేయించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంతా క్లాజ్ ,మేరీ మాత వేషధారణలతో వివిధ ప్రదర్శనలు నిర్వహించి, కోలాహలం చేస్తూ ఆద్యంతం అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ కుల, మత,ప్రాంత,జాతీయతకు క్రీస్తు జన్మదినం ఒక ప్రతీక అన్నారు. ప్రపంచ దేశాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ క్రిస్మస్ అన్నారు. అనంతరం నిర్వాహకులు డైరెక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు,చాక్లెట్లు పంపిణీ చేశారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్, యేసు ప్రభు విశ్వాసకులు కావ్య,శ్రీవిద్య ,ఝాన్సీ,సామ్ స్పర్జియన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది కలిసి ఘనంగా క్రిస్మస్ ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థులకు క్రిస్మస్ వేషధారణ వేయించి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ కృష్ణ, కరస్పాండెంట్ శివశంకర్, డైరెక్టర్లు యాదగిరి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

- ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేష్

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల కార్పొరేట్ పాఠశాలలతో సమానంగా ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు మొగుళ్ళపల్లి మండలంలోని కోరికిశాల లోని మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తాళ్లపల్లి రాకేష్ అన్నారు. మంగళవారం రాఘవరెడ్డిపేట టేకుమట్ల అంకుశాపూర్, సుబ్బక్కపల్లి, సోమనపల్లి, ఆసిరెడ్డిపల్లిలో మంగళవారం ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం నిర్వహించారు. 6వ తరగతిలో 100 సీట్లు 7, 8, 9, 10వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సదవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపు కొమురెల్లి, యారా దేవేం దర్, అందె కుమార్, అజయ్(పీఈటీ), మార్క కిరణ్, పొతుగంటి మహేష్, గౌడ రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు..

ఎస్ఐ రేఖ అశోక్‌కు క్యాష్ రివార్డు

నవతెలంగాణ-గణపురం



గణపురం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రేఖ అశోక్... జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా క్యాష్ రివార్డు అందుకున్నారు. 160 కేజీల గంజాయిని పట్టుకున్నందుకు జిల్లా ఎస్పీ అభినందించి ఈ అవార్డును అందించి నట్లు మంగళవారం ఆయన తెలిపారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బందికి కూడా క్యాష్ రివార్డు అందించినట్లు తెలిపారు.

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం... ప్రభుత్వ లక్ష్యం



- మంత్రి దనసరి సీతక్క

రూ.17 కోట్ల98లక్షలతో రోడ్ల పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ - ములుగు

రోడ్లను మండల కేంద్రాలకు అనుసంధానం చేస్తూ నూతన రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. మంగళవారం జిల్లాలోని కన్నాయిగూడెం, ఏటూరు నాగారం, మంగపేట మండలంలో రూ.17కోట్ల98లక్షలతో ఏర్పాటు చేయనున్న రోడ్లు, నూతన భవన నిర్మాణాల పనులకు ఎస్పి షబరిష్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించినట్టు తెలిపారు. ప్రభుత్వ భవనాలు లేనిచోట నూతన పరిజ్ఞానంతో భవనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే రూ. 2 లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేశారని, రానున్న రోజులలో రైతు బంధు అందించడంతో పాటు రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందజేయనున్నట్టు చెప్పారు. మహిళల కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్టు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 52వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగా, జిల్లాలో 187 మంది ఉపాధ్యాయులుగా, 40 మంది పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారని అన్నారు. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా నేటి ప్రజా ప్రభుత్వం ప్రతి గంటకు మూడు కోట్ల రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని, అయినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో లైబ్రరీ సెంటర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఆర్డీఓ వెంకటేష్, పంచాయితీ రాజ్ ఈఈ అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లో సైతం ....

ఏటూరునాగారం ఐటీడీఏ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంవత్సర కాలంలోనే మారుమూల గ్రామాల్లో సైతం రహదారుల ఏర్పాటుకు నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం కన్నాయిగూడెం మండలాల్లో మంగళవారం సీతక్క పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్ల అభివ ద్ధికి పంచాయతీరాజ్ శాఖ నుండి నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. రామన్నగూడెం గ్రామం నుండి పక్కాపురం వరకు రెండున్నరకోట్లతో రోడ్ల పనులు, జడ్పీ రోడ్డు నుండి రాంనగర్ వరకు రూ.50 లక్షలతో రోడ్ల మరమ్మతులకు రాంనగర్ వెళ్లే రహదారిలో వాగుపై నిర్మించిన బ్రిడ్జికి నిధులు సరిపోకపోవడంతో మరో 3కోట్లు అదనంగా మంజూరు చేసినట్టు తెలిపారు. రామనగర్ గ్రామంలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం కోటి రూపాయలను మంజూరు చేశామన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతతో పనులు చేయాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపట్టే రోడ్ల కొట్టుకుపోకుండా ఉండాలన్నారు. రానున్న రోజుల్లో కూడా పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అనతరం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో రూ.30లక్షలతో నిర్మించిన డిప్యూటీ రేంజ్ అధికారుల భవనాన్ని ప్రారంభించారు. అధికారులు అక్రమ కల్ప స్మగ్లిం గ్ కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కన్నాయి గూడెం మండలంలో రూ. కోటి 20లక్షలతో ఆర్అండ్‌బి రోడ్డు నుండి కొత్తూరు వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రైతు వేదికలో



27మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కు లను పంపిణీ చేశారు. మంత్రి వెంట జిల్లా ఎస్పీ శబరిష్ రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చంద్ర, ఆర్డీవో వెంకటేష్, ఏటూరు నాగారం తాసిల్దార్ జగదీశ్వర్, కన్నాయిగూడెం తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో అనిత, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇరుస వడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల అధ్యక్షులు చిటమట రఘు కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

ఆహ్లాదంగా బ్లాక్ బెర్రీ ఏర్పాటు

ములుగు జిల్లా పస్రా - తాడ్వాయి గ్రామాల మధ్య దట్టమైన అటవీ ప్రాంతంలో బ్లాక్ బెర్రీ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి సీతక్క తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం మంత్రి విలేకరులతో మాట్లాడారు. అటవీ ప్రాంతాలలోని వాగులు వంకల ద్వారా ప్రవహిస్తున్న నీటిని సేవిస్తే పలు రకాల వ్యాధులు నయమయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ క్రూషల్ నిధుల ద్వారా అటవీశాఖ ఏర్పాటు చేసిన బ్లాక్ బెర్రీ పర్యాటకులను ఆకట్టుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. దేశ విదేశీయుల పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. జిల్లా కేంద్రానికి ప్రవేశిస్తున్న సమయంలోనే గట్టమ్మ తల్లి ఉండడం, అక్కడి నుండి కొంత దూరం రాగానే యునెస్కో గుర్తింపు పొందిన 800 సంవత్సరాల నాటి రా



మప్ప ఆలయం సరస్సు పర్యాటకులను కనువిందు చేస్తున్నదని అన్నారు. రామప్పలో రూ.70కోట్లతో కాటేజీలో ఏర్పాటుతో పాటు ఐలాండ్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని, అక్కడి నుండి కొంత దూరం రాగానే లక్నవరం సరస్సు, సరస్సులో ఉయ్యాల వంతెలతో నీటితో నిండి ఉన్న లక్నవరం మూడవ ఐలాండ్ తలపిస్తుందన్నారు. తాడువాయి మండలం మేడారం గ్రామంలోని సమ్మక్క సారలమ్మ జాతర, మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, గోదావరిపై అతి పెద్ద వంతెన, దానికి సమీపంలోనే బోగత జలపాతం లాంటి పర్యాటక ప్రాంతాలతో పాటు దైవభక్తి కలిగిన ఆలయాలు, దట్టమైన అడవి ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. రానున్న రోజులలో ఏజెన్సీ గ్రామాల్లో ట్రైబల్ హట్స్ ను ఏర్పాటు చేయబోతున్నామని, జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను విసృత్తంగా ప్రచారం చేయడం బాధ్యతగా తీసుకోవాలని సీతక్క తెలిపారు.

నైపుణ్యంతోనే ఉపాధి : మంత్రి సీతక్క

మహిళలకు నైపుణ్యంతోనే ఉపాధి లభిస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఎస్‌బీఐ ఆర్ఎస్ఈటీఐ ద్వారా మగ్గం కుట్టుశిక్షణ నేర్చుకున్న 65మంది మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. సాయిబాబా ఆలయం వారు ఉచిత శిక్షణకు సహకరించడం అభినందనీయమన్నారు. ఉచిత శిక్షణలను , ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆలయ ఆధ్వర్యంలో మంత్రిని సన్మానించారు. డైరెక్టర్ బాస రవి, పరికి కిషోర్‌కుమార్, రజిత, సజన, సరిత, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు.



నేరాల నియంత్రణలో పోలీసుల పనితీరు భేష్

- మల్టీ జోన్ -2 ఐజీ వి సత్యనారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి

నేరాల నియంత్రణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసుల పనితీరు భేష్ అని మల్టీజోన్-2 ఐజీ వి. సత్యనారాయణ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, ఆర్మ్‌డ్ రిజర్వు ప్రధాన కార్యాలయం, టీసీఆర్‌బి, డిపిఓ బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్, వివిధ విభాగాల పనితీరును ఐజి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా అనేది మావోయిస్టు ప్రభావిత ప్రాంతమని, ప్రస్తుతం మావోయిస్టులు తగ్గుముఖం పట్టినప్పటికీ పలిమల మండలం అనేది కీలకమని అన్నారు. జిల్లా సరిహద్దులుగా మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలు ఉన్నాయని, జిల్లా పోలీసులు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అమలు బాగుందని అభినందించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు సవాల్‌గా మారాయని అన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీలు బోనాల కిషన్, వేముల శ్రీ నివాస్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణనాయక్, డీపీఓ ఏవో ఫర్హానా, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి

- జిల్లా అదన కలెక్టర్ అశోక్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

వినియోగదారులు వస్తువు కొనుగోలుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినియోగ దారుల అవగాహన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం ప్రభుత్వం డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్ ను ప్రకటించినట్లు తెలిపారు. వినియోగదారులు కొనుగోలు బిల్లులు తీసుకుని భద్రపరచుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన వస్తువు పాడైతే నిరీ?త సమయంలో వినియోగదారుల హక్కుల ఫోరంలో ఫిర్యాదు చేసి జరిగిన నష్టానికి తగిన పరిహారం పొందడానికి అవకాశం ఉందని అన్నారు. మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు దగ్గర నుండి నిత్యావసర వస్తువులు, బట్టలు,ఆన్లైన్ లో కొనుగోలు చేసిన వస్తువులల్లో వినియోగదారుడు మోసపోయినట్లు కానీ నాణ్యత లేనపుడు కానీ వినియోగదారులు బిల్లుతో ఫిర్యాదు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజలకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం వినియగదారుల హక్కులు, భాధ్యతలు, న్యాయ సహాయం, చట్టాలు తదితర అంశాలతో కూడిన కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, డిఎం రాములు, డిసిఐసి ఇంచార్జి అధికారి మల్లయ్య, డీఆర్డీఓ నరేష్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్, రైస్ మిల్లర్స్, గ్యాస్, చౌక ధరల దుకణాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచిన కేంద్ర హెూం శాఖ మంత్రి భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధి పస్రా గ్రామంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కండ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. జాతీయ రహదారిపై అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పస్రా చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా రాజ్యాంగాన్ని ఉల్లంఘించాడని విమర్శించారు. కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని, ధరలు ఆకాశాన్ని అంటాయని ఆరోపించారు. రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు విద్య ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు అనేక హక్కులు కల్పించిందని హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని అన్నారు. రాజ్యాంగం రక్షణకు మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు నాయకులు ముమ్మడి ఉపేంద్ర చారి,అంబాల మురళి,ఎస్‌డి అంజద్ జిట్టబోయిన రమేష్, చిన్నపల్లి అశోక్, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలంలోని సీతారాంపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహా రైస్ ఇండస్ట్రీని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ , పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబం ధిత అధికారులను మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో పారదర్శకత కోసం ట్యాబ్ ఎంట్రీలను ప్రతిరోజు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రక్‌షీట్స్ ప్రక్రియ పూర్తి చేయాలని, వాటి ప్రకారం మిల్లర్లు మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మిల్లింగ్ ప్రక్రియను స మర్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి, పకడ్బందీగా నమోదులు చేయాలని సూచించారు.

తండ్రి మందలించాడని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-మంగపేట

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలోని చెరుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన గుండారపు ఈశ్వరయ్య కుమారుడు రఘు(21) ఏటూరునాగారం మండల కేంద్రంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కాగా రఘు కళాశాలకు సక్రమంగా వెళ్లకుండా ఇంటివద్దె ఉండడంతో తండ్రి ఈశ్వరయ్య కళాశాలకు ఎందుకు వెళ్ళడం లేదని మందలించాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రఘు సోమవారం సాయంత్రం పంట చేనుకి వెళ్లి పురుగుమందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న ఈశ్వరయ్య రఘును ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఈశ్వరయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు.

ధాన్యం కొనుగోలులో జాప్యం చేసే చర్యలు

- పౌరసరాపరల శాఖ శాఖ జిల్లా మేనేజర్ రాంపతి

నవతెలంగాణ- ములుగు



ఐకేపీ, పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం మొత్తం సకాలంలో కొనుగోలు చేయాలని, లేదంటే చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాంపతి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కన్నాయిగూడెం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం అరబెట్టిన తరువాత మ్యాచర్ చూసుకొని తూకం వేయా లని అన్నారు. స్థానిక రైతుల సమాచారంతో కన్నాయిగూడెం గ్రామానికి వెళ్లిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ మాట్లాడుతూ గన్నీ బ్యాగుల్లో ధాన్యం నింపి లారీలలో ఎత్తే క్రమంలో మ్యాచర్ 15 శాతం నుండి 14 శాతం వరకు వచ్చిన రైస్ మిల్లర్లు మ్యాచర్ రాలేదని కాలయాపన చేస్తున్నారని, రైతులు ఆందోళనకు గురి అవుతున్నారని అన్నారు. కాగా మిల్లర్లతో మాట్లాడి చర్యలు తీసు కుంటామని డీఎం రాంపతి తెలిపారు.

కొమురం ప్రభాకర్‌కు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో పెసా కోఆర్డి నేటర్‌గా పనిచేస్తున్న కొమురం ప్రభాకర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయ నున్నట్లు స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా చైర్మన్ డాక్టర్ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న హైదరాబాద్ ముషీరాబాద్ సిటీ కల్చరల్ ఆడిటోరియంలో ఏషియన్ కల్చరల్ అండ్ రీసెర్చ్ ఇంటర్నేషనల్ సూర్తే అకాడ మీ న్యూఢిల్లీ, ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, సూర్తే సర్వీస్ సొసైటీ ఇండియా, స్ఫూర్తి వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్ అకాడమీ ఆకుల మహేందర్ చారిటబ ఎల్ ట్రస్ట్‌ఆధ్వర్యంలో కొమురం ప్రభాకర్‌ను సత్కరించి గౌరవ డాక్టరేట్ అవార్డు ను ప్రదానం చేస్తారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసీలకు కల్పించిన 5వ షెడ్యూల్ లోని హక్కులను, చట్టాలు అమలు జరిగే విధంగా కృషి చేస్తున్నందుకు ఈ డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

- వేటగాళ్లపై కేసు : అటవీ శాఖ డివిజనల్ అధికారి రమేష్

నవతెలంగాణఏటూరునాగారం ఐటీడీఏ



వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని ఏటూరునాగారం అటవీశాఖ డివిజనల్ అధికారి రమేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రం లోని ఎఫ్‌డీఓ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ములుగు జిల్లాలోని వన్యప్రాణుల విభాగం ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి లైవ్ ఇండియన్ పాంగోలిన్‌ను రక్షించినట్లు తెలిపారు. వన్యప్రాణుల రక్షణ చట్టం ప్రకారం షెడ్యూల్-ఐ రక్షిత జాతి అయిన ఇండియన్ పాంగోలిన్ (మణిస్ క్రాసి కాడాటా) అక్రమ వేటాడి దానిని పట్టుకొని వేరే వారికి విక్రయించేందుకు వెళ్తున్న వేటగాళ్లను పట్టుకున్నామన్నారు. కన్నాయిగూడెం మండలం భూపతిపూర్, కమాన్‌పల్లి పరిసర ప్రాంతాల్లో వేటగాళ్లు వన్యప్రాణి జంతువుల కోసం వచ్చినట్లు సమాచారం అందడంతో మా సిబ్బంది ప్రత్యేకంగా మూడు రోజుల పాటు శ్రమించి ముఠాను పట్టుకున్నామన్నారు. భూపతిపూర్‌కు చెందిన ప్రధాన నిందితుడు చిదం రవితోపాటు కోరం నాగయ్య, కోరం పెంటయ్య, కోరం కష?మూర్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. పాంగోలిన్ స్కేల్స్, గొడ్డలి, కత్తి, వన్యప్రాణులను ప్రాసెస్ చేయడానికి ఉపయోగించే వంట పాత్రలతో సహా ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పాంగోలిన్‌లను అక్రమ వన్యప్రాణుల మార్కెట్‌లో విక్రయించాలనే ఉద్దేశ్యంతో వేటాడినట్లు నిందితులు అంగీకరించారన్నారు. నిందితులు గతంలో మరొక పాంగోలిన్‌ను చంపి తినేవారని, దాని స్కేల్‌లను వ్యాపారం కోసం నిల్వ చేశారన్నారు. భారతీయ పాంగోలిన్ తీవ్రంగా అంతరించి పోతున్నట్లు జాబితాలో ఇదొక్కటి అన్నారు. మాంసానికి అంతర్జాతీయ బ్లాక్ మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉండడంతో వేటగాళ్లు దీనిపై దృష్టి పెట్టారన్నారు. వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల పాటు రిమాండ్ విధించారని తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే ఏడేళ్లపాటు జైలు, ఒక లక్ష రూపాయలు జరిమానా ఉంటుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

నవతెలంగాణ-2025 క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అనుదినం జనస్వరం దినపత్రిక నవతెలంగాణ - 2025 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'నవతెలంగాణ' దినపత్రిక ఎల్లప్పుడూ ప్రజలపక్షాన పోరాడుతోందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలహీన వర్గాల ప్రజలను చైతన్యం చేయడంలో ముందుంటుందని కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో నవతెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజియన్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు, అడ్వర్టైజ్మెంట్ జిల్లా ఇంచార్జ్ మాలోతు రాజునాయక్, రిపోర్టర్లు ఎండబట్ల భాస్కర్, మారగోని సిద్దయ్య గౌడ్, కలెక్టరేట్ ఏవో మన్సూరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హాథిరాం నాయక్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్, పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేదల పత్రిక 'నవతెలంగాణ'

- గణేష్ టౌన్ షిప్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పేద,బడుగు, బలహీనవర్గాల ప్రజల పక్షాన పోరాడే పత్రికగా నవ తెలంగాణకు పేరు ఉందని పలువురు వక్తలు అభిప్రాయం చేశారు. 2025 సంవత్సరం 'నవ తెలంగాణ' క్యాలెండర్‌ను నెల్లుట్ల గ్రామ సమీపంలోని గణేష్ టౌన్‌షిప్‌లో మంగళవారం కాలనీ అధ్యక్షులు జే. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగాపత్రికలు పనిచేస్తాయన్నారు. ప్రభుత్వంలో జరిగే తప్పులను ఎత్తిచూపుతూ ప్రజలపక్షం వహించే పత్రికలకు సమాజంలో మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల డీలర్ వేముల వెంకన్న గౌడ్, కాలనీవాసులు వేముల రాజుగౌడ్, కుర్రేముల లక్ష్మణ్ గౌడ్, చాగంటి అశోక్ గౌడ్, జె.సత్యనారాయణ, డాక్టర్ రంజిత్ కుమార్, మారగోని సిద్దయ్యగౌడ్‌లు పాల్గొన్నారు.

ప్రజలకు కొమ్మూరి క్రిస్మస్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లాలోని క్రైస్తవ సోదరులకు మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు మంగళవారం తెలిపారు. ఏసుక్రీస్తును ఆరాధించే అందరికీ ఈ సంవత్సరం సుఖసంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఏసుప్రభు అందరికీ ఆదర్శనీయుడని, తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశారన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, ధాతత్వం, త్యాగంఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత ఆశీస్సులు దీవెనలు ఉండాలని ప్రతాప్‌రెడ్డి కోరారు.

ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

- ఘనంగా ప్రీ క్రిస్మస్ సంబరాలు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ప్రథమంగా జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ అలాగే ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేదవారికి, అవసరంలో ఉన్న వారి జీవితంలో శాంటా క్లాస్ లాగా వెలుగులు నింపాలన్నారు. అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని, ఇలాగే ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ తమ జీవితాల్లో శాంటా క్లాస్ ల వెలుగొందుతూ ముందుకు వెళ్లాలన్నారు. అదేవిధంగా క్రిస్మస్ అంటేనే స్టార్స్ అని, అందరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జీవితంలో ఆరోగ్యం బాగుంటేనే స్టార్స్‌లాగా ప్రకాశిస్తారని తెలిపారు. అంతకుముందు పలువురు క్రీస్తును స్తుతిస్తూ పాటలు పాడారు. అలాగే వారందరితో కలిసి కలెక్టర్ కేకును కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, ఇతర జిల్లా అధికారులు, పాస్టర్ ఫ్రాన్సిస్, సిస్టర్స్ ఇన్నమ్మ, మేరీ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం




మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ గట్టగల్ల యాదయ్య మరణించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ తాటికొండ రాజయ్య వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవలు అందించిన మహనీయులు యాదయ్య అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థానం మాజీచైర్మన్ సంపత్, నాయకులు భాగ్యలక్ష్మి, గండి యాదగిరి, కేమిడి యాదగిరి, కరుణాకర్, నర్సయ్య ,రాజు నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి ప్రముఖుల పరామర్శ ...

మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచి గట్టగల్ల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మంగళవారం వారి పార్థివదేహంపై ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, కిశోర్, జిల్లా కార్యదర్శి నల్ల లాజర్ , మండల అధ్యక్షుడు సురేష్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భిక్షపతి, మార్కెట్ డైరెక్టర్‌లు మోహన్, శ్రీలతరాజారవీందర్‌రెడ్డి, రాజు, బీజేపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాగరాజు, కార్తీక్, వసంత్, యాకయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

దండోరా కళామండలి జిల్లా కో-ఆర్డినేటర్‌గా ఎల్లయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



దండోరా కళామండలి జనగామ జిల్లా కోఆర్డినేటర్‌గా మండలంలోని గూడూరుకు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ధూంధాం కళాకారుడు గుగ్గిళ్ళ ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జనగామలో జరిగిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి గిద్దె రామనర్సయ్య, నాయకులు బరిగెలబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన దండోరా కళామండలిని ఏర్పాటు చేశారని ఎల్లయ్య తెలిపారు. జిల్లా గౌరవ అధక్షులుగా గట్టగళ్ళ సంజీవ, అధ్యక్షులుగా గజవెల్లి ప్రతాప్, మహిళ అధ్యక్షురాలిగా కానుగంటి కవితలను ఎన్నుకున్నారని తెలిపారు. ఎల్లయ్య మాట్లాడుతూ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీ ఉపకులాల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టబోయే కార్యక్రమాలన్నింటినీ దళిత కళామండలి విజయవంతం చేస్తుందని అన్నారు. దళిత కళామండలి ఏర్పాటుకు కృషిచేసిన కళాకారులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఐని కలిసిన బోనపెల్లి రఘుపతి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి అభినందనలు తెలియజేశారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి, నాయకులు మోరే శ్రీనివాస్, రాజయ్య, గంగాడి సుధాకర్ రెడ్డి, బొడిగె కుమారస్వామి, కోసరి కట్టయ్య, మూలగుండ్ల సందీప్ రెడ్డి, మారేపల్లి కట్టయ్య పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారులకు సత్వరన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులకు హక్కులు ఉన్నాయని, వాటి గురించి అవగాహన పెంచుకోవాలని, కొనుగోలు చేసి ఉపయోగించే ప్రతి వస్తువు పట్ల జాగ్రత్త వహించాలని, వినియోగదారులు పొందే సేవల పట్ల బాగా ఆలోచించి ఎంపిక చేసుకునే, నిర్ణయం తీసుకునే హక్కు ఉండాలని, ఏది మంచి.. ఏదిచెడు.. అనే వ్యత్యాసం కలిగి ఉండాలన్నారు. అలాగే వినియోగదారుల కోర్టులు న్యాయంతో పాటు భరోసాను కల్పిస్తాయని తెలిపారు.

అంతకుముందు వినియోగదారుల ఛైర్మన్ సాధిక్ అలీ, సభ్యులు నవీన్ శర్మ, విద్యార్థులు వినియోగదారుల హక్కులపై ప్రసంగించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావునాయక్, డీఎం సీఎస్ హతీరామ్, ఏసీఎస్ఓ ఇర్ఫాన్‌ఖాన్, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్‌గౌడ్, డీటీ సీఎస్‌లు శ్రీనివాస్, దేవా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

- పేదల సంక్షేమం ప్రజా ప్రభుత్వానికి సాధ్యం
- ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలను ఆదుకునేందుకే సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాల్లోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలు ఆర్థికంగా నష్టపోకూడదు అనే సదుద్దేశంతో రాజకీయాలకు తావివ్వకుండా సకాలంలో సీఎంఆర్ చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడంలో గత పాలకులు నిర్లక్ష్యం చేశారని, పేదలకు చెక్కులురాకుండా అడ్డుకున్నారని తెలిపారు. వచ్చిన చెక్కులను పేదలకు ఇవ్వకుండా మాయం చేశారని విమర్శించారు. సీఎం సహాయనిధి గ్రామీణ పట్టణ ప్రాంత పేదలకువరంగా మారిందని, ఇప్పటివరకు పాలకుర్తి నియోజకవర్గం లో వేలాది మంది బాధితులకు సీఎంఆర్ చెక్కులనుఅందించి ఆర్థికంగా ఆదుకున్నామ ని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడంలో పాలకుర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రభాగాన ఉందన్నారు. 23 లక్షల 45 వేల 500 లను 62 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించామన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివద్ధి సంక్షేమాలపై ప్రత్యేక దృష్టిపెట్టి అంకిత భావంతో పనిచేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. పేదవాడి ఆర్థికస్వాలంబన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ రంగాల్లో పాలకుర్తి నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలుపుతామని తెలిపారు. అర్హులైన పేదలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు చేస్తున్న వి మర్శలను తిప్పికొట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, నల్ల శ్రీరామ్, ధరావత్ సురేష్‌నాయక్, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్, ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, నాయకులు పెనుగొండ రమేష్, మొలుగూరి యాకయ్య గౌడ్, మారుజోడు సంతోష్, ఏలూరి యాకన్న, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి వీడాలి

ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య



నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ మొండి వైఖరి వీడి సమగ్ర శిక్ష ఉద్యోగుల తో చర్చలు జరిపి న్యాయం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షఉద్యోగులు స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగుల రా ష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి ఝాన్సీసౌజన్య పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. లేకుంటే ఈనెల 27 నుండి కస్తూర్బా పాఠశాలలో ఉన్న టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ ఉద్యోగులందరి నీ సమ్మెలోకి దించుతామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకోవాలని, విద్యా వ్యవస్థ కుంటు పడిందని తెలిపారు. ఇప్పటికే బడుగు బలహీనవర్గాల చెందిన పిల్లలు ప్రభుత్వ కస్తూర్బా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, వారందరూ పరీక్షలకు సన్నద్ధం కావాలంటే సరైన సమయంలో బోధనజరగాలన్నారు. తమ సమ్మెతో విద్య బోధన కొంటుపడిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఖరారు చేసిందని, ప్రభుత్వం మొండి వైఖరి వీడి చర్చలు జరపాలన్నారు.

15 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి ఏమి పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికే ఒకరు రోడ్డు ప్రమాదంలో, మరొకరు మనోవేదనతో గుండె చనిపోయారని తెలిపారు. వారందరికీ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, తక్షణమే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేజీబీవీ లల్లో ఉన్న బోధన, భోజన సిబ్బందిని పూర్తిగా సమ్మెలోకి దించుతామని తెలుపుతూ విద్యాశాఖ అధికారికి లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే తమ ఆందోళన మరింత వద్తం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా జేఏసీ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి బైరగోని దయాకర్ గౌడ్, కోశాధికారి రవీందర్ రెడ్డి, సంఘ నాయకులు శ్రీనివాస్ రాణి అన్నపూర్ణ సునీత సుకన్య రజిత నీరజ స్వప్న మహాలక్ష్మి హేమలత పుష్పలత హరిత యాదయ్య రామచందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు శాసనాన్ని పరిరక్షించుకోవాలి : ఆచార్య విజయబాబు



- గూడూరులో మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలి
- పర్యాటకంగా గూడూరును అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

తొమ్మిది వందల సంవత్సరాలు కలిగిన గూడూరు శిలాశాసనం ద్వారా 1100 సంవత్సరాల చరిత్ర లభిస్తుందని, ఒక గ్రంథంతో సమానమైన గూడూరు శిలాశాసనాన్ని పరిరక్షించుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత చరిత్ర ఆచార్యులు ప్రొఫెసర్ కె విజయబాబు అన్నారు. మండలంలోని గూడూరులో గల శిలా శాసనానికి 900 సంవత్సరాలు పూర్తి కావడంతో శ్రీ పోతన చైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం శిలా శాసన వేడుకలను సాహిత్య కారుడు డాక్టర్ లింగంపల్లి రామచంద్ర తో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం శాసనం పుస్తకాన్ని ఆవిష్కరించారు. గూడూరులో గల గ్రామపంచాయతీ ఆవరణలో శ్రీ పోతన చైతన్యవేదిక అధ్యక్షులు అనుముల ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయబాబు మాట్లాడుతూ 900 సంవత్సరాలు కలిగిన శిలా శాసనాన్ని గ్రామస్తులు కాపాడటం అభినందనీయమన్నారు. గూడూరు శిలాశాసనం గొప్ప చారిత్రాత్మక శాసనమని వివరించారు. గూడూరులో ఆదిమానవుని అవశేషాలు కలిగి ఉన్నాయని, మల్లేశ్వర మందిరం ఉందని తెలిపారు. పర్యాటక కేంద్రంగా గూడూరును గుర్తించి మ్యూజియాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దష్టి పెట్టాలని సూచించారు. విద్యావంతులు, మేధావులు, స్వాతంత్ర్య సమరయోధులకు గూడూరు జన్మనిచ్చిందన్నారు.

గూడూరు శాసన చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం గూడూరుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యల్లంభట్ల నాగయ్య, డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, కేవీ.గోపాలకృష్ణమాచార్యులు, ఆర్తిపరాన్ కుషం, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్యలతోపాటు కవులు, రచయితలు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ను అవమానించేలా మొన్న పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి, కేంద్ర కేబినెట్ నుంచి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని హసన్‌పర్తి 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కరే మాకుదేవుడని,బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమని అన్నారు. దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీశా యని అన్నారు. అంబేద్కర్‌ను అవమానించినందుకు అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, బల్సుకూరి శ్రీనివాస్,మేకల ఆనందం, జన్ను రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖమంత్రి అమితాషా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్ డిమాండ్ చేశారు. జనగామ సీపీఐ(ఎం) కార్యాలయంలో బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి జోగు ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను కించపరిచి, అవమానపరిచేలా కేంద్రహోంశాఖమంత్రి అమితాషా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఆగ్రాన్ని కలిగించి నిరసనలకు దారితీసాయన్నారు. అయినప్ప టికీ అమిత్‌షా కానీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కానీ బాధ్యత తీసుకొని దిద్దుబాటు చర్య చేపట్టలేదన్నారు. ప్రధానమంత్రి మోడీ కూడా ఈ వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా పదవులను అనుభవిస్తూ అవహేళన చేయడం సిగ్గుచేటని విమర్శించారు.

ఇప్పటికైనా దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. లేకపోతే బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరినీ కలుపుకొని పెద్దఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు కల్యాణ లింగం, బోట్ల శ్రావణ్, నాయకులు కొండ వరలక్ష్మి, సుమ, యాకయ్య లక్ష్మి, శీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మాడిశెట్టి కృష్ణమూర్తి

నవతెలంగాణ-బచ్చన్నపేట



విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూటీఎఫ్ పని చేస్తుందని సంఘం జిల్లా కార్యదర్శి మాడిశెట్టి కృష్ణమూర్తి అన్నారు. 6వ రాష్ట్ర మహాసభల గోడవపత్రికలను మంగళవారం జడ్పీహెచ్ఎస్ బచ్చన్నపేటలో ఉపాధ్యాయులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 28,29,30 తేదీల్లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండె కనకయ్య బాల్న శ్రీనివాస్, సద్గుణ చారి, శ్రీనివాస్, కోనరాజమౌళి, గోలి రమేష్, కిరణ్, జ్యోతి పాల్గొన్నారు.

క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకుర్తి



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు మంగళవారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. క్రైస్తవుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రేమ, శాంతి, సామరస్యానికి యేసు బోధనలు మార్గదర్శమని అన్నారు.

అరబిందో హైస్కూల్‌లో క్రిస్మస్ ముందస్తు వేడుకలు

నవతెలంగాణ-జనగామ



స్థానిక అరబిందో హైస్కూల్‌లో మేరీ క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ ఇన్నారెడ్డి, రెవరెండ్ ఫాస్టర్ డాక్టర్ ఫిలిప్పులు విద్యార్థులకు సందేశాన్ని అందిచారు. ఈ కార్యక్రమంలో కే.వాసుదేవరెడ్డి, సిద్దిరాజేశ్వర్, ఉమారాణి మేరీ లత, తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన కార్మెల్ మాత చర్చి

నవతెలంగాణ-పాలకుర్తి



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జరుపుకునే క్రిస్మస్ వేడుకలకు మండల కేంద్రంలో గల కార్మెల్ మాత చర్చ్ రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబైంది. డిసెంబర్ మొదటి వారం నుండి క్రిస్మస్ వేడుకల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో మినీక్రిస్మస్, సెమీక్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కార్మెల్ మాతచర్చి ఫాదర్ పి.రాజారెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో ముస్తాబైన చర్చిలో దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, రామచంద్రాపురం, పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి, పాలకుర్తి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లోని క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.

భక్తి పారవశ్యంలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహిస్తారని ఫాదర్ పి రాజారెడ్డి మంగళవారం తెలిపారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో చర్చి అలంకరణ ఆకట్టుకుంటుంది. చర్చివిద్యుత్ కాంతులు దేదీప్యామానంగా మెరిసిపోతున్నాయి. కార్మెల్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ లిజ్ బెత్ ఆధ్వర్యంలో పాఠశాలలో చిన్నారులు క్రిస్మస్ సంబరాలను జరుపుకున్నారు. దాతల సహకారంతో పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా పాలకుర్తితోపాటు మండలంలోని పలు గ్రామాల్లో చర్చిలను అలంకరించారు.

కంగన్ హాల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సందడి

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలోని ఓ కంగన్ హాల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంగళ వారం సామాన్య వ్యక్తిగా సందడి చేశారు. పెద్దపెద్ద షాపింగ్ మాల్ లో షా పింగ్ చేసే ఈరోజుల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మండల కేంద్రంలో గల చిన్న షాపింగ్ మాల్ లో సామాన్య వ్యక్తిగా వచ్చిషాపింగ్ చేయడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. చిన్నవ్యాపారస్తుల అభివృద్ధికి ఎమ్మెల్యే లాంటి వ్యక్తులు షాపింగ్ చేయడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

జానపద కళాకారుడికి ఘన సత్కారం

నవతెలంగాణ-ఆత్మకూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, యువకళా వాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సారిపల్లి కొండలరావు సౌజన్యంతో మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెంది న తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లోజు దయాకర్‌కు హైదరాబాద్ రవీంద్ర భారతిలో సోమవారం సాయంత్రం నగదు పురస్కారంతో పాటు అరుదైన సత్కారం పొందారు.



వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహనా కల్పించాలని, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24న అమలులోకి వచ్చిందని అలాగే వినియోగుదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి వినియోగదారుల ఫోరమ్స్ చక్కగా పనిచేస్తున్నాయన్నారు. డిజిటల్ విధానం, వర్చువల్ విచారణాల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం అందేలా సంఘాలు పనిచేయాలని సూచించారు. అలాగే ప్రజలతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులలో కూడ వినియోగదారుల చట్టాలపై చైతన్యం కల్పించాలన్నారు. ముఖ్యాంగా ఆహార తనిఖీలలో శాఖాధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలన్నారు. వినియోగదారులు ఎక్కడకూడా నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నకిలీ వస్తువుల మోసాల నుండి బయటపాడాలంటే వినియోగదారులలో చైతన్యం అవసరమన్నారు. వినియోగదారుల సంఘాల సూచనలు, సలహాలు తప్పక పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఈసమావేశంలో డీసీఎస్‌వో ప్రేమ్‌కుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కృష్ణవేణి, వివిధ సంఘాల అధ్యక్షులు, సుధాకర్, జానీ, విజయ్ కుమార్, శ్రీనివాస్ , సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం

ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

సీఐటీయూలో చేరిన ఆశా వర్కర్లు



నవతెలంగాణ-తొర్రూరు

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాష్ట్రవ్యాప్తంగా అలు పెరుగని పోరాటం చేస్తుందని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పీహెచ్‌సీ నుండి ఆశా వర్కర్లు సీఐటీయూలో చేరారు. ఈసందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి మాట్లాడుతూ ఆశాల కోసం సీఐటీయూ నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆశాలు అంకితభావంతో పనిచేస్తున్నారని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని హితవు పలికారు. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు వెంటనే చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సామాజిక భద్రత కల్పిస్తూ రిటైర్ అయిన ఆశాలకు నెలకు రూ.పదివేల పెన్షన్ చెల్లించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా బస్సు జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈజాత మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ఈనెల 28వ తేదీన చేరుకుంటుందని, ఆశాలందరు అధిక సంఖ్యలో జాతాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ తొర్రూర్ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, పెద్ద వంగర మండల కార్యదర్శి రాపోలు వీరన్న, ఆశా నాయకురాళ్ల రేణుక, అరుణ, శోభ, సంధ్య సునీత, సమ్మక్క, శ్రీలత, ఉపేంద్ర, ఇంద్ర, సంధ్య, శ్రీలత, స్వరూప, నాగేశ్వరి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని పేదవారికి స్థలాలు పంపిణీ చేయాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇంటి స్థలాన్ని కేటాయించి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న అన్నారు. ఇనుగుర్తి సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఆకుల రవికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గొడిశాల వెంకన్న మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకొని స్థలాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పనులు చేసిన బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బిల్లులు పెంచాలని డిమాండ్ తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్యశ్రీ సేవలు ప్రభుత్వ ఆరు గ్యారెంటీ పథకాలలో ఉచిత కరెంటు బిల్లు వంటి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. వాటిపై తక్షణమే చర్యలు తీసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య, సోమవారపు ఎల్లయ్య, బండి సత్యం, గంజి సంజీవరెడ్డి, పేశెట్టి శెట్టి ఉప్పలయ్య, మట్టపల్లి నరసయ్య, సుంకరి జన్నయ్య, ఎస్‌కే.అమీర్, మట్టపల్లి అనిల్, మల్లె పాక యాకయ్య, మట్టపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

కాంటాలు పెట్టిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల:



మండల వ్యాప్తంగా మంగళవారం కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు మంగళవారం ఒక్క సంయుక్త ప్రకటనలో కోరారు. అన్న దాతలు ఆరు గాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కల్లా లలో అరబోసుకుని కాంటాల కోసం ఎదురు చూస్తుండగా అకాల వర్షంతో వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లిందని ఆవేదన వెలిబుచ్చారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి రైతుల కష్టం నీటి పాలైందని ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, వర్షాలు మరికొన్ని రోజుల పాటు ఉండే అవకాశం ఉన్నందున వరి కల్లాల వద్ద ఇప్పటికే కాంటాలు పెట్టి నిల్వ ఉంచిన వరి ధాన్యం బస్తాలను ఎగుమతి చేసేందుకు అధికారులు, మిల్లర్‌లు వాహనాలను తక్షణమే ఏర్పాటు చేసి బస్తాలను తరలించేందుకు కృషి చేయాలని కోరారు.

బోరబండ నైట్ ఆల్ట్ బస్ సర్వీసును పునరుద్ధరించాలి

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్/తొర్రూర్



తొర్రూర్ బస్టాండు నుండి బోరబండకు ఉన్నటువంటి నైట్ ఆల్ట్ సర్వీస్‌ను పునరుద్ధరించాలని మండలంలోని వెల్లికట్టె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు డిపో మేనేజర్ పద్మావతిని ట్రాఫిక్ సూపరింటెండెంట్ రజిత రెడ్డిని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్ బస్టాండ్ నుండి బోరబండ వరకు నైట్ ఆల్ట్ బస్సు గత 15 సంవత్సరాల నుండి ఉన్నటువంటి సర్వీసును పునరుద్ధరించి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరడంతో వెంటనే స్పందించి సర్వీసును పునరుద్ధరించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు వెనం సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆలోచన విధానంలో మార్పులు రావాలి



నవతెలంగాణ -మరిపెడ

- **క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్**

ప్రతి మనిషికి ప్రేమ, కరుణ, దయా గుణం ఉండాలని అది జరగాలంటే ప్రజల ఆలోచన విధానంలో అన్యూహమైన మార్పులు రావాలని ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక భార్గవ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మినీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు మానవుల మధ్య దూతగా ఉన్నారని తెలిపారు. ఏసుక్రీస్తు ప్రపంచ శాంతిని కోరుకున్న దేవుడని ఆయన గుర్తు చేశారు. ఈదేశంలో కొన్ని రాజకీయ పార్టీలు లౌకిక దేశాన్ని ఫెడరలిజాన్ని దెబ్బతీసే విధంగా పని చేస్తున్నాయన్నారు. ఇది మంచి పరిణామం కాదని దీంతో రానున్న సమాజానికి పెను ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. క్రీస్తుపూర్వం.. క్రీస్తు శకం అంశాన్ని ఏసుక్రీస్తు పరిగణలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలను అభిమానించడం, ప్రేమించడం నేర్చుకోవాలని, మంచి సమాజం వైపు నడిపించే దశగా కృషి చేసినప్పుడే ఏసుక్రీస్తు కలలుగన్న సమాజాన్ని మనం చూడ గలుగుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ ఆర్డీవో జి.గణేష్, తహసీల్దార్ డి.సైదులు, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి శ్రీని వాస్, ఎంపీడీవో పి.విజయ, ఎంపీవో సోమ్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పి.ఐలుమల్లు, పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్, మాజీ ఎంపీటీసీ పట్టణ నాయ కులు గంధసిరి అంబరీష, జిల్లా కాలం రవీందర్ రెడ్డి, గుగులోతు రవినాయక్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కే.అఫ్జల్, ఏసుక్రీస్తు ఆరాధన కేంద్రం పాస్టర్లు ఉప్పల జాషువా, భాస్కర్, రామాచారి, మహేందర్, గుమ్మడి ప్రభాకర్, దేవరాజు, ప్రసాద్, దేవసహాయం, మేక యేలు, ఉపేందర్, వినయ్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్లు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పక్కా సమాచారం సేకరించాలి



- **మొబైల్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయాలి**
- **జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

నవతెలంగాణ-మహబూబాబాద్:

ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేయాలన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లోలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వే ఇంటింటికి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివారాలు సంబంధిత డాక్యు మెంట్లను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగు తున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో వచ్చిన దరఖా స్తులు ప్రజా పాలన పెట్టుకోవడం జరిగి ందన్నారు. ఈ సర్వేను ప్రభుత్వం సూచించిన గడువులోగా పూర్తి చేయా లని, సర్వే చేసే సర్వేయర్‌లు ఎలాంటి పొర పాట్లు జరగ కుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటి సభ్యులు తప్ప కుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబం ధించిన ప్రతి అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలన్నారు. అలాగే మున్సిపాలిటీల్లో కూడా ఈ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అనంతరం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు సూపర్ చెక్ చేయాలని, సర్వేలో పేరు, వివ రాలు, ఫొటో తది తర వివరాలు సరిగా ఉందా లేదా చెక్ చేసిన తరువాత ప్రభుత్వానికి ని వేదికలు పంపించడం జరుగు తుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు అర్హులు ఎంతమంది ఉన్నారో పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని నమోదు చేశారని అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయా లని, తొందర పాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని, మొబైల్ యాప్‌లో నమోదు చేసే టప్పుడు, ఏమైనా సమస్యలు ఉంటే పై అధికా రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈసమా వేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, హౌ జింగ్ డీఈ రాజయ్య, మహబూబాబాద్, డోర్న కల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు రవీందర్, వెంకటస్వామి, నరేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ నారా యణమూర్తి, ఈడిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, ఎంపీ డీవోలు, ఎంపీవోలు, సురేష్‌లు పాల్గొన్నారు.



తీసుకోరా చిన్నోడా.. ఇవి నీకే..!

పుస్తకాలు ఉండాల్సిన చేతుల్లో.. మద్యం సీసాలు..?

నవతెలంగాణ-ఇనుగుర్తి

సంత్రాలలో చిన్నారులకు ఆట వస్తువులు ఎలా అమ్ముతారో అదేవిధంగా తీసుకోరా చిన్నోడా.. ఇది నీకే..! అన్నట్లుగా వైన్స్ షాపులలో చిన్నారులకు మద్యం సీసాలు అమ్ముతున్న వైనం మండల కేంద్రంలోని వైన్ షాపులో నెలకొంది. చదువుకుంటున్న వయసులో పుస్తకాలు ఉండాల్సిన చేతిలో మద్యం సీసా ఉండడం అందని ఆశ్చర్యానికి గురిచేసింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని లక్ష్మి వైన్స్ షాపులో మద్యం విక్రయిస్తున్న యాజమాని వయసుతో తేడా లేకుండా మద్యాన్ని అమ్ముతున్నారు. ఓవైపు పెద్దపెద్ద అక్షరాలతో 21 సంవత్సరాలు నిండిన వారికే మద్యం విక్రయిస్తామని బోర్డులు నామమాత్రంగా పెడుతున్నారనే దానికి సందేహం తెలుపుతున్నారు. మంగళవారం వైన్‌షాప్ కు వచ్చిన మైనర్ బాలుడు మద్యం కొనుగోలు చేస్తున్న క్రమంలో చిన్నపిల్లలకు ఇలాంటి ప్రదేశాలకు ప్రవేశం లేదు అని చెప్పకుండా మద్యం సీసాలు యాజమాన్యాలు విక్రయిస్తున్నారు. దీనిని చూసిన ప్రజలు పుస్తకాలు పట్టే వయసులో మద్యం సీసాను ఆ చిన్నారికి షాపు యజమానులు ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు షాప్ యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు





రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను, కులాలను గౌరవిస్తుందని క్రిస్మస్ వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో క్రిస్మస్ ప్రేమ విందు వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ రుగ్మతలను పార దోలడానికి ఏసుప్రభు చేసిన కృషికి గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తి ఆ ప్రభువు అందించేలా ప్రార్థించాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు మధు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ఏసు ప్రభు చేసిన కృషి గుర్తుగా క్రిస్మస్ వేడుకలు

ఇనుగుర్తి:

సమాజరుగ్మతలను పారదోలడానికి ఏసుప్రభు చేసిన కృషికి గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్య మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పరమగురు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పాల్గొని మాట్లాడారు. క్రిస్మస్ వేడుకలను ప్రతి ఒక్కరు స్నేహభావంతో నిర్వహించుకోవాలని, తదనంతరం చిన్నారులతో కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డీటీ ఆకుల రవి, ఎస్సై మురళీధర్ రాజ్, ఏవో మహేందర్, పాస్టర్ సొల్లేటి వీరాచారి, సీహెచ్.ఉపేందర్, మోహన్‌రెడ్డి, ఇజ్రాయిల్ మండల పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్, పీఏసీఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, సీనియర్ నాయకులు బైరు అశోక్ గౌడ్, గుజ్జునూరి బాబురావు, మీటు నాయక్, చిన్నాల కట్టయ్య, వల్లం మురళీ, గట్టిగొర్ల వెంకన్న, బండి వెంకన్న, బానోతు వీరన్న, శివాజీ, చిన్నాల ఐలయ్య, మాలి జంపయ్య, కొనతం ప్రభాకర్, నద్దునూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రమేష్ చందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు..



నవతెలంగాణ-గూడూరు

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాధవపెద్ది ప్రదీప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల నాయకులు సతీష్‌రావు, గూడూరు పట్టణ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రసూల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ, మండల ప్రచార కార్యదర్శి ఎలమందల శ్రీను, మండల నాయకులు పూజారి శంకర్, రమేష్, భీమాగాని శ్రీను, గంగయ్య, సూర శ్రీను, టౌన్ యూత్ అధ్యక్షులు వల్లపు నాగరాజు, రాము, బోడ టంగు, మనోజ్, రాం ప్రసాద్ వివిధ గ్రామాల అధ్యక్షులు బోజీ, గట్టుమల్లు, రాజబాబు, ప్రభాకర్, బాలు, కార్తీక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

నల్లు సుధాకర్‌రెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

నవతెలంగాణ-కురవి

రాజ్యాంగాన్ని మార్చాలనే అమిత్ షా లాంటి వారు అంబేద్కర్‌ను అవమానించే విధంగా ప్రవర్తించే మనువాదుల దాడిని తిప్పి కొట్టడానికి ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు . సీపీఐ కురవి మండల కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో జరుగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన అంబేద్కర్ లాంటి మహనీయున్ని సాక్షాత్తు కేంద్ర హోంమంత్రి అవమానించడం అంటే దేశంలోని కోట్లాదిమంది దళిత, గిరిజన, బలహీన వర్గాలను అవమానించినట్లేనని, గత పదేళ్లుగా బిజెపి వ్యూహాత్మకంగా, లౌకిక ప్రజాస్వామిక, సమాఖ్య, విధానాలను నిర్వీర్యపరచడానికి బరితెగించి ప్రయత్నాలు కొనసాగిస్తుందని, భారత రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని స్థాపించడానికి చేసే ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ 99 ఏళ్ల ఆవిర్భావ ఉత్సవాలను ఈనెల 26వ తేదీన ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, దొంతు రామ్మూర్తి, దూది కట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, కురియాల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమానికి అంకిత భావంతో ప్రభుత్వం పని చేస్తుంది



- **పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి**

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అంకిత భావంతో పనిచేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు, పెద్దవంగర, వివిధ గ్రామాలకు సంబందించిన 46 మంది బాధితులకు మంజూరైన రూ.15,13,000 సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థికసాయాన్ని అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అంది స్తున్న సాయాన్ని ఆమె కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, బ్లాక్,మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల జీవితం కొత్త తరానికి స్ఫూర్తిదాయకం

పెన్షనర్లు యువతకు ఆదర్శమని, పెన్షనర్ల జీవిత అనుభవాలు, విలువలు, వారు సమాజానికి అందించిన కృషి ప్రతి కొత్త తరానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక లయన్స్ సేవాభవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెన్షనర్లు సమాజానికి అందించిన సేవలు మరువలేనివని, వారి సేవలకు గౌరవంగా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పెన్షనర్లు తమ జీవితంలో అత్యంత కీలకమైన సమయాన్ని సమాజానికి, ప్రభుత్వ సేవలకు అంకితమిచ్చారని, వారి కృషి ఫలితంగా ఈరోజు మన సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వృద్ధుల సంక్షేమానికి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. ఆసరా పెన్షన్ పథకం వంటివి పథకాలు వృద్ధులకు ఆర్థిక భద్రతను అందిస్తున్నాయన్నారు. పెన్షనర్లకు ప్రభుత్వ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సోమిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

పులుసం సాంబయ్య జన్మదిన వేడుకలు

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలోని వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య తన పుట్టినరోజును పురస్కరించుకొని పాలు, పండ్లు, బ్రేడ్ లను రోగులకు అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ సమాజంలోని చాలా మంది నిరుపేదవారు అనారోగ్య సమస్యలతో మెరుగైన వైద్యం కొరకు ప్రభుత్వ దవాఖానాకు వస్తూ ఉంటారు. వీరి మధ్య నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఇలా ప్రతి ఒక్కరూ సామజిక స్పృహను కల్గి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్‌లు, స్టాఫ్ నర్సులు సుమతి, మమత, పద్మ సంపత్, ఆంజనేయులు, మండల విద్యాశాఖాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, అశోక్‌లు పాల్గొన్నారు.

నేడు మల్హర్‌రావు మండలంలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన



నవతెలంగాణ-మల్హర్‌రావు

నేడు బుధవారం మల్హర్‌రావు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్‌బాబు పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మల్లారం గ్రామంలోని శ్రీవేంకటేశ్వర రైస్ మిల్, పెద్దతూండ్ల అరేవాగు వద్ద ఫర్టిలైజర్ దుకాణాల ప్రారంభోత్సవం కార్యక్రమాలతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎస్పీ శబరీష్‌కు కృతజ్ఞతలు : డీసీఆర్ డీఎస్పీ కిషోర్‌కుమార్



నవతెలంగాణ - ములుగు

జిల్లా పోలిస్ హెడ్‌క్వార్టర్స్‌లోని కీలక కార్యనిర్వాహక విభాగమైన జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(డిసిఆర్) డీఎస్పిగా ఈ కిషోర్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా పోలిస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో జిల్లా కార్యకలాపాలను పర్యవేక్షించడం, జిల్లా నేర గణాంకాలను సేకరించి ప్రాసెస్ చేయడం, నేర సమాచారాన్ని సేకరించడం, విశ్లేషించడం బాధ్యత అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని తెలిపారు.

కన్నాయిగూడెం మండలంలో రూ.7కోట్ల64 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ - ములుగు (కన్నాయిగూడెం)

కన్నాయిగూడెం మండలంలో మంగళవారం. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీనాభివద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పర్యటించి రూ. 7కోట్ల 64లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించారు. బుట్టాయి గూడెం గ్రామంలోని కొత్తూరులో రూ.కోటి20లక్షల సీసీ రోడ్ ను, కన్నాయిగూడెం నుండి చిట్యాల గ్రామానికి సీసీ రోడ్ రూ.కోటి70లక్షలతో ప్రారంభించారు. కన్నాయిగూడెం నుండి భూపతిపురం గ్రామం వరకు సీసీ రోడ్ రూ. 2కోట్ల50లక్షలతో, చింతగూడెం గ్రామ పంచాయితీ భవనం కోసం రూ.20లక్షలు, సర్వాయి గ్రామ పంచాయితీ భవన ని ర్మాణం కోసం రూ.20లక్షలు, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం రూ.20లక్షలు, చింతగూడెం అంగన్‌వాడీ సెంటర్ కోసం రూ. 12లక్షలు, సర్వాయి స్కూల్ టాయిలెట్స్ నిర్మాణం కోసం రూ.2లక్షలతో పనులను ప్రారంభించారు. అలాగే మండల ఎంపీడీఓ ఆఫీస్ పర్మినెంట్ కోసం రూ. కోటి50లక్షలు మంజూరు చేశారు. కన్నాయిగూడెం మం డలంలో రూ.7కోట్ల64లక్షల అభివద్ధి పనులను ప్రారం భించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ కాని రైతు లకు ఇప్పుడు ఉన్న



కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.2లక్షల రుణ మాఫీ చేస్తున్నామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ అంటూ 10 సంవత్సరాలు గడిచినంక రుణమాఫీ చేస్తే అది రైతు వడ్డీకి సరిపోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేశారని అన్నారు. కన్నాయిగూడెం మండలం లో పంట పొలాల్లోకి వెళ్లే రోడ్లను, గోదావరి పరివాహ ప్రాం తాల్లో మిర్చి చేనులకు వెళ్లే రోడ్లను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆందోళన అవసరం లేదు : మంత్రి సీతక్క



నవతెలంగాణ-మంగపేట

ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అవసరమైన పథకాలను అందిస్తూ ఆదర్శ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు లేని పోని అపోహలతో ఆందోళన చెందనవసరం లేదని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండలానికి వచ్చిన ఆమె మండల కేంద్రంలో సుమారు రూ.36లక్షలతో నూతనంగా నిర్మించిన రేంజ్ క్వార్టర్స్‌ను ప్రారంభించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ... త్వరలోనే రైతులకు రైతుభరోసా, రుణమాఫీ నిధులు అందుతాయని వెల్లడించారు. ఆర్అండ్‌బి, ఐటీడీఏ, పంచాయతీరాజ్, ఎన్ఆర్ఇజీఎస్‌ల కింద రోడ్లు మంజూరయ్యాయని గ్రామాలకు మహర్దశ రాబోతుందని వెల్లడించారు. మంగపేట మండల కేంద్రంలో నూతనంగా రోడ్డు నిర్మించడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ములుగు జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో అగ్రగామిగా చేస్తానని తెలిపారు. లక్నవరం, రామప్ప, పస్రా నుండి పచ్చని అడవులు, తాడ్వాయిలో సమ్మక్క సారక్క వాజేడు బొగత జలపాతం, మంగపేటలో మల్లూరు హేమాచలం పర్యాటక శోభను కలిగిస్తున్నాయని అన్నారు. ఈ ప్రదేశాలను అభివృద్ధి చేస్తే ములుగు జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మండల కేంద్రం నుండి మండలంలోని బ్రాహ్మణపల్లి, దోమేడ నిమ్మగూడెం గ్రామాలకు వెళ్లి పలు నూతన రోడ్లకు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి ఎంపీడీవో బద్రు, తహసీల్దార్ తోట రవీందర్, కాళేశ్వరం సర్కిల్ సీసీఎఫ్ డాక్టర్ బి ప్రభాకర్, ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, తాడ్వాయి ఎఫ్‌డీఓ వజ్రారెడ్డి, మంగపేట ఇన్‌చార్జి ఎఫ్ఆర్‌వో ఎం అశోక్ కుమార్, డీఆర్ఓ ఎం కోటేశ్వర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ రవి చందర్, ఇసార్ ఖాన్, మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, యానయ్య, తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మన్‌రావుకు పుట్ట మధు ఘన నివాళి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నమనేని లక్ష్మన్‌రావు(60) మంగళవారం మృతిచెందాడు. బుధవారం ఆయన అంత్యక్రియలకు మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ హాజరై లక్ష్మన్‌రావు పార్థివ దేహంపై పార్టీ కండువా కలప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుందని బాధిత కుటుంబీకులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇటీవల కారుపాక కొమరమ్మ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్, మంథని నియోజకవర్గం బీసీ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి, జాగృతి మహేష్, యూత్ అధ్యక్షులు అలిమ్‌ఖాన్ బీఆర్ఎస్ పలిమల మండల అధ్యక్షులు జవాజి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రామాలయానికి నగదు బహూకరణ

నవతెలంగాణ-గణపురం

శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి మైక్ సెట్ కోసం వర్ధన్నపేటలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న బొజ్జ మంజుల సురేందర్ దంపతులు నగదు బహుకరించారు. ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్, కమిటీ సభ్యులు మాదాసు అర్జున్, బుర్ర రాజ గోపాల్, బండారు శంకర్, మూల శ్రీనివాస్, బటిక స్వామి, మాదాసు మొగిలి దయ్యాల భద్రయ్య, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశం అభివృద్ధి

- మండల అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్

నవతెలంగాణ-చిట్యాల

బీజేపీతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ అన్నారు. బూత్ కమిటీల్లో భాగంగా మంగళవారం మండలంలోని ముచినిపర్తి గ్రామంలో నూతనంగా బూత్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందుతుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో అభివద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం బూత్ కమిటీ అధ్యక్షులుగా కనికే శ్రీకాంత్, బూత్ కార్యదర్శిగా గోగుల మోహన్‌రెడ్డి, లబార్తి ప్రముక్, నీలి సుధాకర్ రెడ్డి మనకి బాత్ ప్రముక్ పుప్పాల శ్రీనివాస్, ఇంగిలి శంకర్రావును ఎన్నుకున్నారు.



ప్రజా సేవకుడు శ్రీనివాస్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామానికి చెందిన మానం మహేష్ వివాహం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. మంగళవారం వారి స్వగృహంలో మాజీ జెడ్పీటీసీ భర్త, ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ వధూవరులను కలిసి ఆశీర్వదించారు.

జనవరి 6 నుంచి దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆరు మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశానికి జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 23న నోటిఫికేషన్ విడుదలవుతుందని ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 6వ తరగతిలో అన్ని సీట్లకు ప్రవేశాలు ఉంటాయని 7నుంచి 10వ తరగతి వరకు మాత్రం ఖాళీలు ఉంటే భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ కేటగిరి విద్యార్థులు రూ.125, ఓసిలు రూ.200 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఆసక్తి ఉన్న వారు www.telanganams.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

మరోసారి అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎస్ హరీశ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 31వ తేదీతో అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో 3 నెలలపాటు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు జనవరి 1, 2025 నుంచి మార్చి 31, 2025 వరకు అక్రిడిటేషన్ కార్డుల గడువును పొడిగిస్తూ ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు సంబంధిత శాఖ అధికారులు సమాచారం అందజేశారు.

కాళేశ్వరంలో పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి కొలువుదీరిన కాళేశ్వరంలో మహాశివరాత్రి, సరస్వతి నది పుష్కరాల నిర్వహణకు కార్యాచరణతో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం మహాదేవపూర్‌లో రూ. 36లక్షలతో శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి అర్చిగేట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. మే 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సరస్వతి నది పుష్కరాలకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రానున్నట్లు తెలిపారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఈ ప్రాంత ప్రాతినిధ్య మంత్రి శాసన సభ్యుడిగా దేవాదాయశాఖ అన్ని వసతులు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీధర్‌బాబు వివరించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్‌లో గోదావరి నది, ప్రాణహిత నదులు కలిసే సంగమ తీరంలో అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించడంతో పుష్కరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండ చైర్మన్ చల్ల తిరుపతయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి బాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ కార్యనిర్వహణాధికారి ఏ. మారుతి సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, మహదేవపూర్ కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





అమిత్ షాను భర్తరఫ్ చేయాలని వినతి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి భర్తరఫ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఏఐసీసీ,పీసీసీ ఆదేశాల మేరకు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌ను కలిసి కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమోరండం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బట్టు కర్నాకర్, ఐఎన్‌టిసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, పసునుటి రాజేందర్, మాచర్ల సంతోష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భువన సుందర్, కౌన్సిలర్ ముంజాల రవీందర్,హుస్సేన్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ



నవతెలంగాణ - ములుగు

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్‌వర్మ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళ వారం జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ని పార్లమెంట్ సమావే శాలలో అంబేద్కర్‌ను అవమానపర్చేలా అమిత్ షా వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేయ డం దుర్మార్గమన్నారు. దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. రా జ్యాంగ బద్ధంగా మంత్రిగా ఉండి అంబేద్కర్‌ని కించపరిచేలా మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. అమిత్ షా తన పదవికి రాజీనామా చేయకుంటే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని అన్నారు. అనంతరం ములుగు బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు శాంతియుత నిరసన ర్యాలి నిర్వ హించి కలెక్టర్‌కు మెమొరాండం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి లు, మైస సతీష్,పసులాది ముకేష్,జిల్లా ఉపాధ్యక్షుడు కలువల నరేష్,అసెంబ్లీ అధ్యక్షుడు కోగిళ అజయ్ కుమార్, బహుజన కళాకారుడు పొరిక శ్యామల నాయ క్, బహుజన నాయకులు శ్రీకాంత్, శివ, ఏటురునాగారం మండల అధ్యక్షుడు శ్రీధర్, మండల నాయకులు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జీ దూడపాక సుమన్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాజ్యాంగం ద్వారా మంత్రిగా ఎన్నికై అధికారం చేపట్టి ఆ రాజ్యాంగాన్ని రచించిన బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని బహు జన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జీ దూడపాక సుమన్ డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్రమంత్రి మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లా డుతూ... అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఎన్నికైన అమిత్ షా బాధ్యత గల అధికారంలో ఉండి అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు మానుకోని దేశ ప్రజ లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ నాయకులు సంగి రవి, మేకల ఓంకార్, రేణిగుంట్ల కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-మహదేవపూర్

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్య దర్శి కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మహాదేవపూర్ మండలంలో పర్యటించారు. ఆయనను మ ర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా కాలేజీ హాస్టల్స్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హాస్ట ల్స్ లేక విద్యార్థులు పై చదువుల కోసం ఇతర జిల్లాలకు వెళ్లి ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారన్నారు. హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు.



ఎస్ఎస్‌ఏ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు దిలీప్

నవతెలంగాణ - ములుగు

ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలని టిపిటి ఎఫ్ సీనియర్ నాయకులు దిలీప్ అన్నారు. గత పదిహేను రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న ధర్నా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యల మీద శాసన సభలో సభ్యులు ప్రశ్నలు లేవనెత్తినా కూడా స్పందించకపోవడం తగద న్నారు. ఎన్నికల హామీగా ఇచ్చిన ఎస్ఎస్ఏ ఉద్యోగుల క్రమబద్ధీకరణ హామీని మ రిచిపోయినట్టున్నదని అన్నారు. ఉద్యోగులు సమ్మె ఉండటం వల్ల గ్రామీణ ప్రాం తాల్లో, విద్యాశాఖ కార్యాలయాల్లో రోజువారీ పనులు నత్తనడకన నడుస్తు న్నాయన్నారు. ఉద్యోగులు,ఉపాధ్యాయులు ధర్నాలో ఉండటం వల్ల ఆదివాసీ ప్రాంత విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకుని ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందుకు 26న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు హాత్కర్ సమ్మయ్య అన్నారు. అనంతరం ధర్నాను విరమింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని అందించిన వినతిని ముఖ్యమంత్రికి అందజేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి రాజ్ కుమార్‌ను కోరారు. కార్యక్రమంలో రఘురాం, రామన్, జైరాం, ఎ స్ఎస్ఏ ఉద్యోగులు భాస్కర్ రెడ్డి, స్వప్న, కర్నాకర్, సుబ్బారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన బైక్... వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-గణపురం

బైక్‌ను మరో బైక్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన గణపురం మండలం బుద్ధారం గ్రామంలోని ప్రధాన రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుద్ధారం గ్రామానికు చెందిన నల్లబెల్లి సంపత్‌రావు ఇంటి నుండి బయలుదేరి రోడ్డు ఎక్కుతుండగా ములుగు నుండి గణపురం వెళ్తున్న ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో సంపత్‌రావుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించారు. సంపత్‌రావు తలకు తీవ్ర గాయాలు అయినట్లు పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది.

అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని

- భర్తను హత్య చేయించిన భార్య
- 24 గంటల్లో హత్య కేసును చేదించిన ములుగు పోలీసులు
- ములుగు డీఎస్పీ నలువాల రవీందర్



నవతెలంగాణ - ములుగు

అక్రమ సంబంధానికి భర్త అడ్డువస్తున్నాడని భర్తను భార్య హత్య చేయించిన కేసును 24 గంటల్లో ములుగు పోలీసులు చేదించారు. మంగళవారం ములుగు డీఎస్పి నలువాల రవీందర్ వివరాలు వెల్లడించారు. గోదావరిఖనికి చెందిన మృతుడు ఓర్సు శ్రీను((37) కొంతకాలంగా హను మకొండలో భార్య స్వప్నతో కలిసి నివాసం ఉంటూ డ్రైవర్ వృత్తితో జీవనం సాగి స్తున్నాడు. ఈక్రమంలో స్వప్న. బుర్ర సంతోష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొంద. ఇందుకు భర్త శ్రీను అడ్డుగా ఉంటున్నాడని, తాగుడుకు బానిసై తరచు తనని వేధింపులకు గురిచేస్తున్నాడనే నెపంతో అతనిని హతమార్చేందుకు కుట్ర పన్నారు. బుర్ర సంతోష్‌కు రూ.30వేలు ఇచ్చి అతడి స్నేహితుడైన ఆకుల అనిల్, అతని స్నేహితుడు బెల్లంకొండ చంద్రమోహన్‌ల సహాయంతో హత్యకు పన్నాగం చేశారు. స్వప్న తన భర్త శ్రీనును మేడారం దర్శనం వెళ్దామని చెప్పి ఈనెల 21న హనుమకొండ నుండి శ్రీనును స్వప్న, అనిల్, చంద్రమోహన్‌లు కలిసి ఆటోలో తీసుకెళ్లారు. అలాగే బుర్ర సంతోష్ ఆటో వెనక కారులో బయ లుదేరారు. ములుగు చేరుకోగా అక్కడ శ్రీనుకు మద్యం తాగించి గొడవపడి పెద్ద బండ రాయితో తలపై కొట్టి హతమార్చి అక్కడి నుండి పరారయ్యారు. ఈనెల 22న ములుగు మండలం బండారుపల్లి రోడ్డు లోని ఓపెన్ ప్లాట్‌లో గుర్తు తెలి యని వ్యక్తి హత్యకి గురయ్యాడని తెలుసుకున్న ములుగు ఎస్హెచ్ఓ వెంకటేశ్వర్ రావు ఘటన స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. ములుగు డీఎస్పి నలు వాల రవీందర్ నేతృత్వంలో పస్రా సీఐ రవీందర్, ములు గు ఎస్హెచ్ఓ వెంకటేశ్వరరావు, వారి సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేసి నిందితులను 24 గంటల్లోనే మంగళవారం ములుగు గట్టమ్మ గుడి దగ్గర పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి నుండి హత్యకు ఉపయోగించిన కారు, ఆటోను, 5 మొబైల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు. అనంతరం నిందితులు ఓర్సు స్వప్న, హసన్‌పర్తి మండలం మడిపల్లికి చెందిన బుర్ర సంతోష్, అదే గ్రామానికి చెందిన ఆకుల అనిల్, నడికూడ మండలం కంటాత్మకూర్‌కు చెందిన బెల్లంకొండ చంద్రమోహన్‌ను ములుగు కోర్ట్‌కు రిమాండ్ నిమిత్తం తరలించారు. కేసును చేధించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.



నూతన పోలిస్‌స్టేషన్‌ను ఎస్పీ పరిశీలన

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని మంగళవారం ములుగు ఎస్పి డాక్టర్ శబరిష్ పరిశీలించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్పీ శబరిష్ కు స్థానిక ఎస్సై టివిఆర్ సూరి స్వాగతం పలికారు. అనంతరం నిర్మాణం పూర్తయి పెయింటింగ్ చివరి దశలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి నిర్మాణం పట్ల ఆయన సంత ప్తి వ్యక్తం చేశారు.డిసిఆర్బి నూతన డిఎస్పీగా ఈ కిషోర్ కుమార్ నియామకం

'భూక్య జంపన్న' ఆర్థిక సహాయం

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన మామిడి రాజ్‌కుమార్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోయిల మహేష్, వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ ,విక్రమ్ యాదవ్, ఫేకు సింగ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.







టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ జాయింట్ సెక్రెటరీగా యాల్లా సురేందర్ రెడ్డి

కమిటీ సభ్యులు గా జిల్లా కార్యదర్శి మోత్కూరి కోటి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ యూనిటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ కమిటీలో చోటు లభించింది. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(టిజి ఎన్పిడిసిఎల్ కంపెనీ) నూతన కమిటీ ఎన్నిక సోమవారం హనుమకొండ పట్టణం విద్యుత్ కాలనీలోని డిప్లమా అసోసియేషన్ బిల్డింగ్‌లో యూనియన్(సీఐటీయూ) కంపెనీ ఐదవ మహాసభలు నిర్వహించారు. కమిటీ ఎన్నికల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి యాల్లా సురేందర్ రెడ్డినీ కంపెనీ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మోత్కూరి కోటిని కమిటీ సభ్యులుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా యల్లా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.... సర్వీసులకు అనుగుణంగా విద్యుత్ సంస్థలో రిక్రూట్మెంట్ జరగాలని అన్నారు. ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేసి అన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించాలని అన్నారు. సబ్ స్టేషన్లలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు పని ఒత్తిడి కారణంగా మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పన్నెండు నుంచి పదిహేను రోజులు డ్యూటీ చేయిస్తూ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి మోత్కూరి కోటి మాట్లాడుతూ... ఆర్టిజన్ కార్మికులకు 2023 -24 పెయిడ్ హాలిడేస్ ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అన్ మ్యాన్ కార్మికులకు ప్రతినెల ఒకటో తారీకు రూ.15560 నేరుగా బ్యాంకు ఖాతా ద్వార చెల్లించాలని కోరారు. యూనియన్ కంపెనీ కమిటీలోకి తమను తీసుకున్నందుకు కంపెనీ కమిటీ నాయకత్వానికి, రాష్ట్ర కమిటీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాజకీయ లబ్ధికోసమే ఆరోపణలు

కాంగ్రెస్ పార్టీ కాటారం అధ్యక్షురాలు జాడి మహేశ్వరి

నవతెలంగాణ-మల్హర్‌రావు





మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తన రాజీకయ లబ్ధికో సమే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నా రని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యకురాలు జాడి మహేశ్వరి ఆరోపించారు. మండలంలోని కొయ్యూర్ గ్రామంలో మంగళవారం మల్హర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పలిమెల మండలంలోని భూముల విషయంలో పుట్ట మధు చేస్తున్న ఆరో పణలు దొంగే దొంగల్లో కలిసి దొంగా దొంగ అన్న చందంగా ఉంద న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నప్పుడు పలి మెల భూవివాదం ఆయన దృష్టికి రావడంతో రికార్డులను న్యాయ ని పుణలతో పరిశీలన చేయించారని తెలిపారు. పుట్ట మధు, బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. మంత్రి సోదరుడికి దక్కన్ సిమెంట్ కంపెనీలో 50 శాతం వాటా ఉందని కాంగ్రెస్ నాయకులే రైతుల భూములను కంపెనీకి కట్టబెట్టారని పుట్ట చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని, అసత్యప్రచారాలు మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాళ్లు కొండూరి మమత, రజిత పాల్గొన్నారు.

జిల్లా కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బల్ల మహేందర్

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ ప్లీడర్ గా ఇందారపు శివకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్





జయశంకర్ భూపాలపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా న్యాయవాది బల్ల మహేందర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జయశంకర్ భూపాలపల్లి ఏజిపిగా ఇందారపు శివ కుమార్‌ను నియమించినట్లు తెలంగాణ లా సెక్రటరీ గవర్నమెంట్ లీగల్ , లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ డిపార్ట్మెంట్ హైదరా బాద్ వారు నియామక ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ నుండి వెలువడ్డాయి. ఈ సందర్భంగా బల్ల మహేందర్, శివకుమార్ మాట్లాడుతూ తమ నియామకానికి సంహరించిన మంత్రి శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సీనియర్ న్యాయవాది, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూనూరు సురేష్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

భూ బాధితులకు నష్టపరిహారం అందించాలి : ఎన్‌హెచ్‌ఆర్సీ

నవతెలంగాణ-టేకుమట్ల

మంచిర్యాల నుండి వరంగల్ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే 163 కారిడార్ కోసం 2019 నుండి భూమిని రైతులకు ఇష్టం లేకపోయినా తీసుకునే ప్రయత్నం చేసి, ఎకరాకు దాదాపు రూ.30 లక్షలు ఇస్తామని రైతులను ఒప్పించారని, ఆమేరకు నష్టపరిహారం చెల్లించాలని ఎన్‌హెచ్ ఆర్‌సీ మండల అధ్యక్షులు శాస్త్రాల కిరణ్ కోరారు. మండలంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మూడు మండలాల్లో దాదాపు 26 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం జరగబోతుందని, కానీ నష్టపరిహారం మాత్రం అందలేదన్నారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన మాట ప్రకారం ఓకే విడుతగా పూర్తి డబ్బులు ఇచ్చిన తర్వాతే పనులు ప్రారంభించాలని కోరారు. ఎన్‌హెచ్‌ఆర్సీ మండల ప్రధాన కార్యదర్శి నాంపెల్లి వీరేశం, ఉపాధ్యక్షులు కొలుగూరి సదానందం ఉన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ములుగు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ సృజన్ కుమార్ అధ్యక్షతన 60మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిలుగా రవిచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ హాజరై చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందే విధంగా చర్యలు చేపడతామన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 27 మందికి ఇదే వేదిక నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గతంలో బాధితులు పెట్టుకున్న ఫండ్ లో సగం కూడా వచ్చేది కాదని, ఇప్పుడు పూర్తిస్థాయిలో అందిస్తున్నామని అన్నారు. మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ములుగు బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, జిల్లా కార్మికశాఖ అధ్యక్షులు కొం7పెల్లి శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

తాడ్వాయి : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కల్యాణ లక్ష్మి చెక్కులు, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్య క్రమం చేపట్టారు. ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్ స్థానిక తహసీల్దార్ బాద గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్‌లతో కలిసి హాజరయ్యారు. మండల వ్యాప్తంగా 28 మంది లబ్ధిదారులకు, 28లక్షల3వేల 248 విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను, 3 లక్షల90వేల,500 రూపాయల విలువ చేసే 10 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం



ఏర్పాటు చేసిన సమావేశంలో రవిచందర్ మాట్లాడారు. ముఖ్యంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. తహసిల్దార్ బాధ గిరిబాబు మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మార్వై దేగల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడారం ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ అరెం లచ్చు పటేల్, మాజీ సర్పంచ్‌లు ఇర్ప సునీల్ దొర, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బెజ్జార్ శ్రీనివాస్, మాజీ మండలాధ్యక్షులు బండారు చంద్రయ్య, నాయకులు నునావత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల భిక్షాటన

ధర్మం చేయండి.. ధర్మం చేయండి.. అంటూ వీధుల వెంట ఉద్యోగులు

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె పదిహేనవ రోజుకు చేరుకుంది. మంగళవారంతో పదిహేను రోజులు గడుస్తున్నా కూడా ప్రభుత్వం స్పందించకపోవడంతో మంగళవారం రోజు సమ్మెలో భాగం గా వినూత్నంగా బిక్షాటన కార్యక్రమం చేసి సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆలోపు పే స్కేల్, ప్రభుత్వ ఉద్యోగుల వలె సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని, పిటిఐలకు 12 నెలల వేతనం, ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5లక్షలు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన వా రికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్య క్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, దేవేందర్, వెంకటేశ్వర్లు, నీలంబాబు, సుబ్బారెడ్డి, దేవి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్దీకరించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-మహదేవపూర్

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో మంగళవారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందించారు. మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రానికి వచ్చిన మంత్రికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. 18సంవత్సరాలుగా 19600మంది రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని జీతాలతో మెరుగైన విద్య కోసం తమ శక్తికి మించి పనిచేస్తున్నామని అన్నారు. తమను విద్యాశాఖలో విలీనం చేసి, ప్రతి ఉద్యోగికి జీవిత బీమాతోపాటు ఆరోగ్య బీమా రూ.10లక్షలు కల్పించాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవీ విరమణ చేస్తున్న ప్రతి ఉద్యోగికి ప్రత్యేక బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. సిఆర్పిలు ఆకుల రాజయ్య, సిద్ది మహేష్, స్వాతి, సతీష్, కంప్యూటర్ ఆపరేటర్ రాజు, సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిట్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తుగా జీసస్ జన్మదిన పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠ శాలలో మేరీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మేరీమాత, ఏంజెల్, శాంటా క్లాజ్ వేషధారణలో విచ్చేసి క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ... జీసస్ చూపిన మార్గం ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని తెలియజేశారు. ఈ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అభివృద్ధి దిశగా మేడారం

మంత్రి ధనసరి సీతక్క

నవతెలంగాణ -తాడ్వాయి

అభివృద్ధి దిశగా సమ్మక్క సారలమ్మ దేవస్థానం పనులు కొనసాగుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మేడారం పర్యటనలో భాగంగా క్యూ లైన్‌లపై శాశ్వత షెడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మేడారం దేవదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి రాజెంద్రం అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రూ.22.75కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. శివరాంసాగర్ విఐపి రోడ్డు రూ.2.75 కోట్లు, ఊరటం రోడ్డు రూ.2కోట్లు, కన్నెపల్లి రోడ్డు రూ.2కోట్లు, కాల్వపల్లి రోడ్డు రూ.2.50కోట్లు, అంతర్గత రోడ్లకు రూ.3కోట్లు, కాల్వపెల్లి- ఊరట్టం రోడ్డుకు రూ.8కోట్లు, సమ్మక్క సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి రూ.1.92 కోట్లు, మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పలు రాష్ట్రాల్లోనీ దేవస్థానాల్లో భక్తులకు అత్యధిక సౌకర్యాలను పరిశీలించి, మన మేడారంలో కూడా శాశ్వత ఆధునిక సౌకర్యాలు అందించడానికి పనులు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు మేడారం అభివృద్ధికి చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. మేడారం మహా జాతరకు ఒక కోటి 50లక్షల మంది భక్తులు వస్తారని వారికి మేలైన మెరుగైన సౌకర్యాలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అరెం లచ్చు పటేల్, పిఆర్, ఈఈ అజయ్‌కుమార్, పూజారులు కాక సారయ్య, కాక వెంకన్న, సిద్దబోయిన అరుణ్, చందా రఘుపతి, మిగతా పూజార్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, సీనియర్ నాయకులు జంగా వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగు డిఎస్పి ఎన్ రవీందర్, పస్రా సిఐ గద్ద రవీందర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

ప్రపంచంలో అసాధ్యంఅంటూ ఏది లేదు

సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ.లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచంలో అసాధ్యమంటూ ఏదిలేదని కష్టపడి సాధించి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ.లక్ష్మీనారాయణ అన్నారు. శివాని హైస్కూల్ భీమారంలో 10 ఏళ్ల విశత్ ఫెస్ట్ ని ర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సిబిఐ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ హాజరై విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితం అంటే నిన్ను నువ్వు చూసుకోవటం కాదు, నిన్ను నువ్వు రూపు దిద్దుకోవటంసక్రమంగా ఆలోచించినట్టయితే ఈ ప్రపంచంలో అస్సలు సాధ్యంకానీ విషయం అంటూ ఏది లేదు. మనకు కావాల్సింది అల్లా పాజిటివ్ గా ఆలోచించి ముందడుగు వేయాలి అన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ జీవితంలో కేవలం నువ్వు ఒక్కసారే జీవిస్తావు. కానీ ఆ జీవితంలో నువ్వు సరైన పనులను చేస్తే ఒక్కసారి జీవించినా చాలు అది అందరి మదిలో నిలిచిపోతావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు.సురేందర్ రెడ్డి , వి .చంద్రమోహన్, టీ .రాజ్ కుమార్, రమేష్, ఏ .మురళీధర్, సంతోష్‌రెడ్డి,వి.సురేష్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదల విముక్తికోసం పోరాటలు చేసిన సీపీఐ



నవతెలంగాణ-ధర్మసాగర్

దేశవ్యాప్తంగా భూమికోసం భుక్తికోసం పేదల విముక్తికోసం పోరాటలు చేసిన పార్టీ సిపిఐ అని హనుమకోండ సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు.మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో సోమవారం సిపిఐ వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సంతర్భంగా గ్రామశాఖ కార్యదర్శి గోకల రాజయ్య అధ్యక్షతన సిపిఐ జెండాను ఎగుర వేసి అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో సిపిఐ నాయకులు దేశవ్యాప్తంగా భూమికోసం భుక్తికోసం పేదల విముక్తికోసం పోరాటలు చేసి అమరులైనరని అన్నారు. 1925, కాన్పూర్లో స్థాపించిన పార్టీ 2025 డిసెంబర్ 26 తేది రోజవరకు వంద సంత్సరములు పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా తెలిపారు. నాటి నుండి నేటివరకు దేశావ్యాప్తంగా పెదలకోసం అనేక పోరాటలు చేసిన ఘనత సిసిఐ పార్టీకి దక్కుతుందన్నారు.

అమరుల అశయ సాధనకోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమములో సిపిఐ నాయకులు ధర్మసాగర్ మండల కార్యదర్శి కోట్టే వేంకటేశ్, తెలంగాణ గిరిజన సమైక్య కార్యదర్శి మాలోతు శంకర్ నాయక్,సిపిఐ మండలనాయకులు రాజారపు రత్నం, దేవన్న, చిన్నరాజు, గట్టయ్య, సునీల్,లింగం తదితరులు పాల్గోన్నారు.

ఎర్రబెల్లి వృద్ధుడి అదృశ్యం



నవతెలంగాణ-వేలేరు

కూలీ పనులతో కుటుంబాన్ని పోషించుకునే వృద్ధుడు అదృష్యమైన సంఘటన మండలంలోని ఎర్రబెల్లిలో చోటుచేసుకుంది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన గంగరపు మొగిలి (65) అనే వృద్ధుడు వరంగల్ నగరంలో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈనెల 21న పనులకు వెళ్లిన మొగిళి ఇంటికి చేరక పోవడంతో కుటుంబ సభ్యులు ఆచూకి కోసం బంధువుల ఇళ్లలో వెదికినా లభించలేదు. దీంతో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. గంగరపు రఘు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మొగిలి చివరి సారి వేసుకున్న డ్రెస్ లేత పసుపు రంగు చొక్కా, లోపల ఎరుపు బనియన్, లేత నలుపు రంగు ప్యాంటు వేసుకున్నాడు.ఆచూకీ తెలిసిన వారు ఎస్సై 8712685128 , 8712685011 నంబర్స్ కాల్ చేయగలరని తెలిపారు.

క్రిస్మస్‌ను పురస్కరించుకొని దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు మంగళవారం క్రిస్టమస్ కానుకగా సుమారు 250 చర్చుల పరిధిలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు దిలీప్ బహుకరించిన దుప్పట్లను బాధ్యులుగా నియమించిన యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర హరీష్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్, కట్కూరి రేవంత్, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, బస్కే ప్రణయ్, హసన్ పర్తి మండల అధ్యక్షులు వీర సుధాకర్, అయినవోలు మండల అధ్యక్షులు కత్తి సుధీర్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు బర్ల సతీష్, పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, హన్మకొండ మండల అధ్యక్షులు డోలి సాగర్, యువజన నాయకులు అచ్యుత్,జక్కుల రాజు, హరీష్ తేజా, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

జే డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిరాణా షాపు ఏర్పాటు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్లు లో జే డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ జేడీ లక్ష్మీనారాయణ మంగళవారం ఏనుగల్లు గ్రామానికి చెందిన మాసాని స్రవంతి అనే మహిళకు నూతనంగా కిరాణం షాపు ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంగళవారం షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సీఎంకప్ క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ క్రీడల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌లో జిడిబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి సీఎంకప్ క్రీడల నిర్వహణపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుండి జనవరి 2 వరకు హనుమకొండలో రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం జిల్లాలో ఉన్న పాఠశాలలు, గ్రామస్థాయిలో యువతి, యువకులు రిజిస్టర్ చేసుకొని మండల స్థాయి నుండి క్రీడలు నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ఈనెల 27 నుండి జనవరి 2వరకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించిన ఏ ర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి, భోజనం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, క్రీడలు జరుగు ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ,రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు.

అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడాభివద్ధి అధికారి అశోక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలి : సీపీ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్లపట్ల పోలీసులు కఠినముగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మీల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్‌కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.

అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణకై పోలీస్‌స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని,ముఖ్యంగా పోలీస్‌స్టేషన్‌కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లోఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాంనాయక్, ఇన్స్ స్పెక్టర్ వెంటరత్నం, ఎస్ఐలు సురేష్, రవీందర్, శ్రీకాంత్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్‌జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య క్రిస్మస్ కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు ఉద్యోగులకు, అధికారులకు వారి కుటుంబ సభ్యులకు అందరికీ పేరుపేరునా క్రిస్మస్‌పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ లో పండుగలన్నీ ఉద్యోగులు అందరూ కుటుంబ సభ్యులుగా ఘనంగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ నేతలకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఉద్యోగులందరికీ ముందే క్రిస్మస్ వచ్చినట్టుగా ఉంది అని పేర్కొన్నారు. ప్రపంచమంతా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు.జిల్లా ఉద్యోగుల పక్షాన కలెక్టర్, జిల్లా అధికారులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరికీ క్రిస్మస్ కేక్ స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకరెడ్డి,డి అర్ ఓ గణేష్, డిఅర్డిఏ పిడి మేన శ్రీనివాస్, డిఎంహెచ్ ఓ అప్పయ్య, ట్రెజరీ అధికారులు ఎ టి ఓ శ్రీనివాస్‌రెడ్డి, అన్వర్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్, కత్తి రమేష్, రాముునాయక్, మొయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజేష్ ఖన్నా,భగవన్‌రెడ్డి, భరత్,గౌతమ్, పావని, నవీన్, భరత్, అశోక్, వెంకన్న, అనూప్, ప్రణయ్,పధ్వి,అశోక్,కష్ణ,పైడి రాజు,భాస్కర్,రమేష్, మహమూద్, గోవర్ధన్, రజిత, రఫీ, మాధవి, సింధు రాణీ, ప్రణీత్, కల్యాణి, సరస్వతి, రావళిక, గోపికృష్ణ, వెంకట్రం,విజయ లక్ష్మి,సురేందర్,ఎర్ర ప్రగడ , వెంకట స్వామి,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
9
బుధవారం డిసెంబర్ 25, 2024 www.navatelangana.com

మున్సిపల్ కార్మికులకు రూ. 26 వేలు ఇవ్వాలి: ఎఐటీయూసీ

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు పెంపు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలని, ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం హనుమకొండలోని బాలసము ద్రంలో ఎఐటీయూసీజిల్లా కార్యాలయంలో మంగళవారం వేల్పుల సారంగపాణి అధ్యక్షతన వహించారు. తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ అనుబంధం) హనుమకొండ జిల్లా సమితి అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పనిచేస్తున్న పారిశుధ్య, ఔట్ సోర్సింగ్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, వీరికి కనీస వేతనం నెలకు రూ. 26వేల అమలు చేయాలని వేతనం నేరుగా రాష్ట్ర ప్రభుత్వం వీరి ఖాతాల్లో జమ చేయాలని, ప్రమాద భీమా రూ.5 లక్షలు, మరణ మట్టి ఖర్చులు రూ. 30 వేలు, మరణించిన లేదా ఉద్యోగ విరమణ పొందిన వారి కుటుంబానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా 30 రోజుల్లో పని కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి బొక్క ఎలియా, యాదమ్మ, కోశాధికారి ఎ.ఎల్లస్వామి, ఉపాధ్యక్షులు ఎస్‌కే.షమీం, కార్యదర్శి నాగుల శ్రీకాంత్, మున్నంగి రఘు, కుమార్, రాజేందర్, కె.లక్ష్మి , దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ చేయూత

నిఖిల్‌కు కంప్యూటర్ అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని భట్టు తండా కు చెందిన భట్టు నిఖిల్‌కు ఎన్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంప్యూటర్‌ను మంగళవారం అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బట్టు తండా గ్రామానికి చెందిన బట్టు నిఖిల్ ఐఎటి పరీక్షల కోసం ఆన్‌లైన్ కోచింగ్ తీసుకోవడానికి కంప్యూటర్ అవసరమని నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీనియర్ సైంటిస్ట్ మోహన్‌ను అభ్యర్థించాడు. ఈ నేపథ్యంలో, ఫౌండేషన్ దాత వాంకుడోత్ రమేష్ ముందుకు వచ్చి, కంప్యూటర్‌తో పాటు నోటుబుక్స్,పెన్నులను ఉచితంగా ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా అందజేశారు.

తాగునీటికి బోర్ ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువుముందు తండాలో తాగునీటి కోసం మంగళవారం బోరుకు శంకుస్థాపన చేశారు. అనంతరం బోరు పడటంతో స్థానిక తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాపాక రేణుకానాగయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు సరోజన లచ్చునాయక్, మహ్మద్ అలీ, మైనారిటీ మండల నాయకులు ఎస్‌కే.అక్బర్ పాషా, నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ టీకాల పంపిణీ

నవతెలంగాణ - నెక్కొండ

మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో పశు గణాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శనను నిర్వహించారు. పశువైద్యులు రాంమోహన్, రాజులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నాయని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 96 పశువులు 58ఎదుకు రాని, 32 దూడలకు నట్టల నివారణ మందులు, ఆరింటికి గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో జేవీవో నాగేంద్ర, వీఎ జంపయ్య, గోపాలమిత్ర ఏరియా సూపర్‌వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రులు నాంపల్లి భిక్షపతి, రావుల రాజు, రామరాజు, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

ఏకశిలా డిజీ పాఠశాలలో.. క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

శివనగర్‌లోని ఏకశిలా డిజి పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ జీసస్ యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. మత భేదాలు ఉండకూడదని దైవచింతన, శాంతియుత విధానాలు సమాజ అభివద్ధికి తోడ్పడుతాయన్నారు. క్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్ మానవాళికి మార్గదర్శకత్వమన్నారు ఈకార్యక్రమంలో భాగంగా పిల్లలు క్రిస్మస్‌కు సంబంధించి వివిధ రకాల వేషాధారలతో, ఆటపాటలతో ఆకట్టుకున్న పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వలస కార్మికులకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలి..

వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న



నవతెలంగాణ -మర్రిపెడ

తెలంగాణ రాష్ట్రంలో పలు రంగాలలో పనిచేస్తున్న వలస కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని, వలస కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధ యూనియన్) రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై వారు సర్వే చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ వలస కార్మికులు గత అనేక సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో స్థిరపడి కార్మిక రంగంలో భవన నిర్మాణ రంగంలో శ్రమను ధారపోస్తుండగా ప్రభుత్వాలు వారికి తగిన గుర్తింపును కల్పించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వలస కార్మికులను గుర్తించి వారికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులతో పాటు, ఆదుకోవాలని కోరారు. అనేక ఏళ్ల నుండి ఇక్కడే స్థిర నివాసం ఉంటున్న కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మార్బుల్స్ యూనియన్ నాయకులు పటాన్ పాషా, బి.రాంబాబు, బానోతు కాంతమ్మ, బానోతు సునీత, రమాదేవి ధరావతు లలిత బాలాజీ బానోతు చిట్టిబాబు, జె రామచంద్ర, విజయ, తదితరులు ఉన్నారు.

విజ్ఞాన్ హైస్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మేరి క్రిస్మస్ వేష ధారణలో అందరిని ఆకట్టుకున్నారు. అదేవిధంగా క్రిస్మస్ ట్రీని తయారుచేసి క్రిస్మస్ పండుగ ఉద్దేశించిన చిత్రాలను స్వయంగా గీశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ వెనగండ్ల చంద్రమోహన్, ఉపాధ్యాయులు కుంచాల నిర్మల, కొణతం స్వప్న, యనమల్ల అనిత, మద్దెల నీరజ, తోట అనిత విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి:



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కేంద్ర హోం మంత్రిగా ఉన్న అమిత్ షా అనుచితంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించే విధంగా అంబేద్కర్ కృషి చేశారన్నారు. ఈసమావేశంలో చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, చౌటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్, చింతనెక్కొండ గ్రామ బూత్ కన్వీనర్ గాడుదుల రవి తదితరుల పాల్గొన్నారు.

పోషకాహార లోపాన్ని తరిమికొట్టాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

పోషకాహార లోపాన్ని తరిమికొట్టాలంటే కౌమార దశలో ఉన్నటువంటి బాలబాలికలలో ఉన్న అనారోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి అవస రమైన చికిత్సను అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఒకరికొకరు సహకరించుకోవాలని అప్పుడే గర్భిణులు, బాలింతలు, పిల్లల పోషణ స్థాయి మెరుగుపడుతుందన్నారు. అంగన్‌వాడీలు, సూపర్‌వైజర్లు, గృహ సందర్శనలు చేసి లబ్ధిదారుల ఆరోగ్య స్థితిగతులను అంచనా వేస్తూ అవ సరమైనటువంటి సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. మండల స్థాయి లో పోషణను అంచనా వేయడానికి ఆయా మండలాల తహసీల్దార్‌లఆధ్వర్యంలో అన్ని శాఖల సమావేశం



నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా పోషణ్ అభియాన్ కో-ఆర్డినేటర్, కార్తీక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి, డీఎంఅండ్ హెచ్ ఓ సాంబశివరావు, డీఈవో జ్ఞానేశ్వర్, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి , ఆయుష్ డిపార్టుమెంట్ డాక్టర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి



బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధి జంతు ప్రదర్శనశాల భద్రకాళి బండ్ ప్రాంతాలలో బల్దియా కుడా కు చెందిన ఇంజనీరింగ్ అధికా రులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా జూ పార్కులో పర్యటించిన నేపథ్యంలో వరద నివారణ ముప్పును ఎదుర్కోవడానికి అడ్వకేట్స్ కాలనీ, నంది హిల్స్ కాలనీ తదితర ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు ప్రభావాన్ని నివారించడానికి జూ పార్కులో బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించిన కమిషనర్ ఏర్పాటుకు జూ పార్క్ లో అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం భద్రకాళి బండ్ ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ భద్రకాళి చెరువులో నీటిని తొలగించిన తరుణంలో డిసిల్టింగ్ ప్రక్రియ చేపట్టడానికి గల అవకాశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి తొలగింపు పూర్తయి క్రమం లో మిగిలిపోయిన గుర్రపు డెక్క అవశేషాలను గమనించి వాటి ద్వారా ఆర్థిక లబ్ధి చేకూరే విధంగా వాటి నుండి లభించే ఫైబర్‌ను సేకరించేలా శిక్షణ ఇచ్చి ఎస్‌హెచ్‌జీ మహిళలను ప్రోత్సహించి ఉపాధి పొందేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సీపీవో అజిత్‌రెడ్డి, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, కుడా బల్దియా ఈఈలు భీమ్ రావు, సంతోష్ బాబు, ఏసీపీలు రజిత, ఎర్షాద్, ఏఈ మేనక, సానిటరీ ఇన్స్‌పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడి సర్వీస్ బుక్ 7 నెలలుగా అజ్ఞాతంలో..!

గురుకులంలో మాయం... రైల్వే స్టేషన్ లో ప్రత్యక్షం..

'నవతెలంగాణ' కథనాలతో స్పందించిన యంత్రాంగం

నవతెలంగాణ-రాయపర్తి

విద్యార్థినిలను ఉన్నత మార్గంలో నడిపించే విద్యాలయమది.. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే కాదు తెలంగాణ రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలుగాంచిన గురుకుల పాఠశాల, కళాశాల. అంతటి ఘన కీర్తి గాంచిన రాయపర్తి గురుకులంలో గత ఏడు నెలలుగా గందరగోళం నెలకొంది. కొన్ని సంవత్సరాలుగా పాతుకుపోయిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు పర్మనెంట్ ఉద్యోగస్తులను టార్గెట్ చేస్తూ అనేక రకాల ఇబ్బందులకు గురి చేసే క్రమంలో గురుకులంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహించిన దేవిప్రసాద్ సర్వీస్ బుక్ మాయమై సోమవారం రాత్రి వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రత్యక్షం కావడం జరిగింది. వివరాల్లోకి వెళితే అధ్యాపకుడు దేవి ప్రసాద్ జూన్ 4 2021వ తేదీ నుండి ఆగస్టు 1, 2024 వరకు రాయపర్తి గురుకుల హాస్టల్‌లో విధులు నిర్వహించాడు. అతనికి సంబంధించిన 35 సంవత్సరాల సర్వీస్ బుక్ గత ఏడు నెలల క్రితం రాయపర్తి గురుకుల హాస్టల్‌లో మాయమైంది. ఈవ్యవహారంతో నవతెలంగాణ పత్రికలో గురుకులంలో గందరగోళం, నిద్రావస్థలో నిఘా నేత్రాలు, సర్వీస్ బుక్కు మాయం అనే పలు కథనాలు ప్రచురితం కావడంతో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తిలు హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. దాంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తురాలని రాయపర్తి గురుకుల హాస్టల్ నుండి పరకాల గురుకుల హాస్టల్‌కు బదిలీ చేశారు కొన్ని కారణాల వలన అక్కడి నుండి ఇనుగుర్తి హాస్టల్ కు పంపిచారు.. సర్వీస్ బుక్



పోయిన దేవి ప్రసాద్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడని సమాచారం.. విషయం శ్రుతిమించడంతో భయాందోళనకు గురైన సర్వీస్ బుక్ మాయం చేసిన వారు వరంగల్ రైల్వే స్టేషన్‌లో వదిలి వెళ్లారు. దాంతో స్థానిక రైల్వే స్టేషన్ ఎస్ఐ మైనోద్దీన్ దేవి ప్రసాద్‌కు సమాచారమిచ్చి సర్వీస్ బుక్కును అందజేశారు. బయటి వారికి ప్రవేశం ఉండని గురుకుల హాస్టల్‌లో విధులు నిర్వహించే అధ్యాపకుని 35 సంవత్సరాల సర్వీస్ బుక్కు మాయమై అనేక అనుమానాల నడుమ రైల్వే స్టేషన్ లో ప్రత్యక్షం కావడం వెనుక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల శాఖలో విధులు నిర్వహించే ఉన్నతాధికారుల హస్తం తప్పనిసరిగా ఉందని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఇతరులకు ఎవరికి గురుకుల హాస్టల్‌లో ప్రవేశం ఉండదు అలాంటిది ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఈనెల 30న బల్దియా కౌన్సిల్ సమావేశం

బల్దియా మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా కౌన్సిల్ సమావేశం నిర్వ హించనున్న నేపథ్యంలో మంగళవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈనెల 30న (సోమవారం)బల్దియా ప్రధాన కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని మేయర్ సూచించారు. ఈసందర్భంగా మేయర్ నగరంలో మంచినీటి సరఫరా, లికేజీల అరికట్టుట, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్‌ఓ శంకర్ లింగం, హెచ్‌ఓ రమేష్, ఇన్‌ఛార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, ఈఈ మహేందర్, శ్రీనివాస్, సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మహా నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహా నగర క్రిస్టియన్ సోదర, సోదరీమ ణులకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని క్రిస్టియన్ సోదరులందరు పండుగను సంతోషంగా, అహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమని మేయర్ అన్నారు.

రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ తనిఖీ..



నవతెలంగాణ-వరంగల్

ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్ల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. మంగళ వారం పోలీస్ స్టేషన్ కు చేరు కున్న కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్టులో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా పోలీస్‌స్టేషన్‌కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకాన్ని కలిగించాలన్నారు. ఈతనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్‌స్పెక్టర్ వెంటరత్నం, ఎస్సై సురేష్, రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండలంలోని జల్లి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం 1990-2000 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థుల అపూర్వ కలయిక ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత ఒక చోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని, చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన కమశిక్షణ, చదువుతో నేడు ఉన్నత స్థానంలో వున్నామని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరయ్య చౌదరి, నిరంజన్ కుమార్, పరమేశ్వర్, సోమేశ్వర్, ధన్సింగ్, విద్యార్థులు జన్ను స్వామి, కూస రవికుమార్, వెంకటేశ్వర్లు, యాకయ్య రామకృష్ణ, రాజేందర్, సతీష్, మల్లేశం, రాజ్ కుమార్, శ్రీను, గణేష్, మహేందర్, రవీందర్, మమత, సుజాత, నవత, భద్రమ్మ, యాకలక్ష్మి, రజిత, అనిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం రద్దు చేయాలి

ఎఐకేఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-సంగెం.

రైతుల పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ వారి దోపిడీకి వీలుగా నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చింది, ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ ఎఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ. ఇస్మాయిల్ అన్నారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఎఐకేఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో కుంటపల్లి గ్రామంలో నల్ల చట్టాలను, నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ నిరసన తెలియజేశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో రైతులు పంటలను పండించుకోవడానికి, అమ్ముకోవడానికి సర్వహక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులతో వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడానికి రైతుల హక్కులకై పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గోనె రామచందర్, రౌతు శ్రీనివాస్, జక్కా అశోక్, జక్క మల్లయ్య రాగి రవి, రేణుకక్క, సోమిరెడ్డి రవి, లచ్చన్న వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారుల ఇష్టారాజ్యం

మాజీ ఎంపీపీ బాధావత్ విజేందర్

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎంపీపీ బాధావత్ విజేందర్ అన్నారు. మంగళవారం మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు క్వింటా ధాన్యంకు ఆరు కిలోల వడ్లను దోచుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి రూ.500 బోనస్ ఇచ్చి ఆదుకుంటుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న దళారుల వ్యవస్థను నిర్మూలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

క్రిస్మస్ పండగ సందర్భంగా మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ సిబ్బందికి 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ తన సొంత ఖర్చులతో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా మున్సిపల్ కార్పొరేషన్ లోని శానిటేషన్, మలేరియా, వాటర్ సప్లై లైన్ మెన్ విభాగాలలో పనిచేస్తున్న 45 మంది కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా నిత్యం మురికిలో పనిచేస్తూ ప్రజలను ఆరోగ్యంగా ఉంచుతున్న మున్సిపల్ కార్మికుల శ్రమను వెలకట్టలేమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బోయిన దూడయ్య నాయకులు సంగరబోయిన చందర్, బేడిద వీరన్న, రాంబాబు, కేశవరాజు, శ్రీనివాస్, మధు, రఘు, లత, రాణి, రాజమల్లు, కిరణ్, రాజు, దేవేందర్, శివాజీ జవాన్లు హరినాథ్, రూపారాణి, దశరథ్, శ్యామ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

